ఆంధ్ర సచిత్ర వారపత్రిక
విడి ప్రతి వెల — 60 పైసలు
చందా వివరాలు

	న్యూస్ ఏజెంట్లద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
సంవత్సరం చందా	31—20	33—80
అర్ధ సంవత్సరం	15—60	16—90
మూడు మాసములకు	7—80	8—45

ఉదయం కాదు

తెలుగు ఆంధ్రపత్రిక

విజయవాడ
బుధవారం
12—2—1975
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

పుటలు : 6
వెల : 25 పైసలు



కులం, ఆదాయాల దొంగసర్టిఫికేట్ల నిరోధానికి యంత్రాంగం: ప్రభుత్వ ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11 : కులము, ఆదాయానికి సంబంధించి బోగస్ సర్టిఫికేట్లు జారీకాకుండా నిరోధించడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇవాళ ఉదయం శాసనసభలో చెప్పారు.

శ్రీ జి. భూపతి (కాం) అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ 73—74 లో హైదరాబాద్ కలెక్టరు దర్యాప్తు జరిపినప్పుడు, కులం, ఆదాయాలకు సంబంధించి కొన్ని బోగస్ సర్టిఫికేట్లు జారీ అయినట్లు వెలుగులోనికి వచ్చిందన్నారు. ఈ సందర్భంలో చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కులం, ఆదాయానికి సంబంధించినసర్టిఫికేట్లు జారీచేసే అధికారం ఇప్పుడు అధికారులకు ఇవ్వబడిందనీ, ఆలా చేయడం,వల్ల బోగస్ సర్టిఫికేట్లు జారీ చేసేవారిపై చర్య తీసుకునే వీలు ఏర్పడిందని కొన్ని ఉపప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

కులం, ఆదాయానికి సంబంధించినసర్టిఫికేట్లు జారీ చేయడానికి శాసన సభ్యులకు వున్న అధికారం తీసివేయడం సముచితంగా లేదని శ్రీ పి హెచ్. పీటర్‌పాల్ వాదించారు.

అధికారులు బోగస్ సర్టిఫికేట్లు జారీ చేస్తే వారిపై చర్య తీసుకునే వీలు నిబంధనల ద్వారా లేదని, అధికారులకు అప్పగించడంవల్ల వారిపై బాధ్యత మోపబడిందని, శాసనసభ్యులు గౌరవం తగ్గించాలనే అభిప్రాయం కాదని శ్రీ భాట్టం వివరించారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు పదేళ్ల క్రితం చేసిన బడ్జెట్ ప్రసంగంలో బోగస్ సర్టిఫికేట్లు గురించి ప్రస్తావించారనీ, ఇంతవరకు ప్రభుత్వం ఆ విషయం ఏమి చర్య తీసుకున్నదనీ శ్రీ ఎ శ్రీరాములు (పి డి) ప్రశ్నించారు

బోగస్ సర్టిఫికేట్లను అరికట్టడానికి వీలుగా ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని యోచిస్తున్నట్లు మంత్రి తెలియజేశారు

తహసీల్దార్ ఇప్పుడు సర్టిఫికేట్లు జారీ చేయవలసి ఉండదనీ, దరఖాస్తులను గ్రామస్థాయి నుండి పరిశీలించి, అవి జారీఅయ్యేసరికి జాప్యం అవుతుందనీ, జాప్యం నివారించి ఆయిదు రోజులలోగా సర్టిఫికేట్లు జారీ చేయాలని శ్రీ సి. దాస్ శ్రీ తిరుమలయ్య సూచించారు.

సర్టిఫికేట్లు, త్వరితంగా జారీ అయ్యేట్లు చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

శ్రీ ఎం. హాంకార్ (మార్క్సిస్టు) అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి బదులు చెపుతూ, హైదరాబాద్ జిల్లాలో 13 బోగస్ సర్టిఫికేట్లు జారీ అయినట్లు కనుగొనబడిందనీ, ఇందులో 8 హరిజనులకు, 5 వెనుకబడిన తరగతులకు చెందినవనీ తెలియజేశారు.

—:o:—

గోమికోతో ధర్ సమావేశం

మాస్కో, ఫిబ్రవరి 11: సోవియట్ యూనియన్‌లో భారత రాయబారిగా నియుక్తుడైన శ్రీ డి. పి. ధర్ నిన్న ఇక్కడ సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోను ఆయన కార్యాలయంలో కలుసుకుని గంటా నలభై నిమిషాలు చర్చలు జరిపారు.

ఈ సమావేశం అత్యంత స్నేహపూరిత వాతావరణంలో జరిగిందనీ, పరస్పర ఆసక్తి దాయకమైన పెక్కు విషయాలపై చర్చలు జరిగాయని తెలిసింది.

పాక్‌కు అమెరికా ఆయుధాల సమస్య: సుబ్రహ్మణ్యం వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరాల పునరుద్ధరణ విషయంలో అమెరికా ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలియలేదని ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం శ్రీ భూపేశ్‌గుప్తాకు చెప్పినట్లు తెలిసింది.

అమెరికా ప్రభుత్వం ఇలాంటి చర్యలు తీసుకుంటే కలిగే పరిణామాలు ప్రభుత్వానికి తెలుసునని కూడా ఆయన అన్నారు.

నిన్న ఆర్థిక శాఖ సలహా సంఘ సమావేశములో శ్రీ భూపేష్‌గుప్తా ఈ ప్రస్తావన తెచ్చారు.

—:o:—

వాషింగ్టన్, ఫిబ్రవరి 11 : భారత్‌లో దుర్విని యోగానికి గురిఅయిన ప్రాంతాలకు సహాయంగా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థవారు 50 వేల టన్నుల అమెరికా ఆహార ధాన్యాలను విరాళంగా యిస్తున్నట్లు ప్రకటించారు. వీని విలువ 160 లక్షల డాలరు.



రాబిపంటకు ఎరువుల సప్లై కార్యక్రమం: శాసనసభలో చొక్కారావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11: వచ్చే రాబి సీజన్ కాలంలో ఎరువుల సరఫరాకు గ్రామ స్థాయినుండి కార్యక్రమం తీసుకోబడుతుందని, రైతులకు కేటాయించే కోటాలో 50 శాతం సరాసరి వర్తకుని వద్ద నుండి తీసుకోడానికి ఏర్పాటు జరిగిందని వ్యవసాయ శాఖమంత్రి శ్రీ జె. చొక్కారావు ఇవ్వాళ ఉదయం శాసన సభలో తెలియజేశారు.

శ్రీ నిష్టంకరరావు వెంకటరత్నం (సి. డి.) ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, రాష్ట్రంలో 69 లక్షల కార్డులకు గాను 65 లక్షల కార్డుల వరకు ఇంతవరకు రైతులకు సంపిణీ చేయబడినవని చెప్పారు.

రాష్ట్రానికి తగినంత ఎరువుల కోటా లభిస్తున్నదనీ, అది సక్రమంగా సంపిణీ జరగడానికి సభ్యులు చేసే నిర్దుష్టమైన సూచనలను ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఎస్.డి.ఎస్) ఉపప్రశ్నకు మంత్రి బదులు చెబుతూ నెల్లూరు జిల్లాలో 358 వేల 565 కార్డులకు గాను 261 వేల 126 కార్డులు రైతులకు సంపిణీ చేయబడినవని తెలిపారు.

శ్రీ జి. సోమశేఖర్ (కాం) అనంతపురం జిల్లాకు ఈ యేడాది ప్రత్యేకంగా ఆరువేల టన్నులు కేటాయించినప్పటికీ, పాలగుం నియోజకవర్గాలలో రైతులకు ఎకరానికి కిలోవంతు నైనా ఎరువులు ఇవ్వలేదని విమర్శించారు.

చెరకు రైతులు కర్నాటక నుండి ఎరువులు తెచ్చుకోవలసి వచ్చిందని ప్రభుత్వ ఆదేశాలను జిల్లా అధికారులు భాతరు చేయడం లేదని ఆయన అన్నారు. వాణిజ్య పంటకు అవసరమైన ఎరువులలో 25 శాతం ప్రభుత్వం కేటాయించాలని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ యిచ్చారు.

విశాఖ సూపర్‌బజార్‌కు రు. 11 లక్షలు నష్టం: నిధులు దుర్వినియోగం చేసినవారిపై కేసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11: విశాఖపట్టణం సూపర్‌బజార్‌కు 1967 నుంచి 1971 వరకు రు. 10,70,919 లు నష్టం వచ్చినట్లు సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ఇవ్వాళ ఉదయం శాసన సభలో శ్రీ పి. సన్యాసిరావు (క) ప్రశ్నకు బదులుగా చెప్పారు.

నిధులు దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసు మోపబడిందని ఆయనఅన్నారు. డైరెక్టర్ల బోర్డు యాజమాన్యంలో ఉండగా నష్టాలు వచ్చాయని మంత్రి అన్నారు.

నష్టం వస్తున్న విషయం 1970—71 లో ప్రభుత్వానికి తెలిసిందనీ, డైరెక్టర్ల బోర్డు సక్రమంగా పని చేయకపోవడంతో దానిని రద్దుచేసి, ప్రత్యేకాధికారిని నియమించినట్లు శ్రీ ఎం. వాగిరెడ్డి (క) అడిగిన ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు.

అన్ని సూపర్‌బజారులలోనూ నష్టాలువచ్చినట్లు ఫిర్యాదులు రాలేదనీ, అవి బాగానే పని చేస్తున్నాయనీ శ్రీ సి. జనార్దనరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు.

సికింద్రాబాద్ సూపర్‌బజారులో రు. 2 లక్షలు తోలు వచ్చిన విషయం వాస్తవంకాదా? అని శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (ఇబిఆర్) ప్రశ్నించారు.

ఆ విషయం వాస్తవమేనదీ, దానిపై చర్య తీసుకుంటున్నట్లు మంత్రి శ్రీ సుబ్బారావు తెలియజేశారు.

సహకార స్టోర్సులలో ముఖ్యమంత్రి పోలీసు అధికారులను నియమిస్తున్నారని శ్రీమతి ఈశ్వరీబాయ్ ఆరోపించారు.

సభాసంఘాలలో మాత్రమే రిటైరయిన పోలీసు అధికారులను వేయడం జరిగిందనీ వారికి జీతం ఏమీ ఉండదనీ ముఖ్యమంత్రి చెప్పారు.

దొంగ రవాణా వస్తువులు విక్రయించడం వల్ల సూపర్ బజార్ కు లాభాలు వస్తున్నాయా? అని శ్రీ చేకూరి కాశయ్య (కాంగ్రెసు) అడిగారు.

నిత్యావసర వస్తువుల విక్రయం వల్ల కూడా లాభాలు వస్తున్నాయని మంత్రి సమాధానమిచ్చారు.

జాతీయ అవామీ పార్టీ నిషేధం: రష్యా విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 11 : పాకిస్తాన్‌లో జాతీయ అవామీ పార్టీని నిషేధించి, ఆ పార్టీ నాయకులను జైళ్లలోపెట్టి, పార్టీఆస్తిపాస్తులను జప్తు చేయడాన్ని రష్యా విమర్శించింది.

వాయువ్య సరిహద్దు రాష్ట్రముంత్రి హయత్‌మహమ్మద్‌ఖాన్ షేర్పావు హత్యను పురస్కరించుకుని పాక్ ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది.

ఒక మంత్రి హత్యను అవకాశంగా తీసుకుని పాకిస్తాన్‌లో ప్రతిపక్షమనేది లేకుండా చేయడం సమర్థనీయం కాదని సోవియట్ వార్తా సంస్థ 'టాస్' తెలిపింది.

పెషావర్‌లో అల్లర్లు

నిన్న పెషావర్‌లో వేలాది ప్రదర్శకులు దుకాణాలను ప్రభుత్వ కార్యాలయాలను లూటీచేసి తగులబెట్టారు.

వీరుజాతీయఅవామి పార్టీ కార్యాలయంపై కూడా దాడి చేశారు.

మరి కొంతకాలం పాటు విద్యుత్‌కోత తప్పదు: అసెంబ్లీలో రాజారాంవెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11 : కొత్త గూడెం థర్మల్ విద్యుత్ కేంద్రంలో 110 మెగావాట్ల ఉత్పాదకశక్తి గల రెండుయూనిట్లు 8 రోజులుగా పని చేయడంలేదనీ, వాటిని రెండు రోజులలో పని చేయించడానికి కృషి జరుగుతోందని విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి శ్రీ జి. రాజారాం నేటి ఉదయం శాసన సభలో చెప్పారు.

రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో కోత వర్షాకాలం వరకు ఉంటుందని వచ్చిన వార్తలను శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఎస్. డి. ఎస్) సభ నియమాలలోని 341వ సెక్షన్ క్రింద మంత్రి దృష్టికి తెచ్చారు.

శ్రీ రాజారాం ఈ సందర్భంగా ఒక ప్రకటన చేస్తూ మాచ్‌ఖండ్ పరివాహక ప్రాంతంలో వర్షాలు లేకపోవడం నీటి మట్టం తగ్గిందన్నారు. రెజర్వాయర్‌లో 34 టి.ఎం.సి. నీరు ఉండవలసి ఉండగా, 5.6 టి. ఎం. సి. నీరు మాత్రమే ఉన్నదనీ, గత ఏడాది ఈ సమయంలో 9.1 టి. ఎం. సి. నీరు ఉన్నదని మంత్రి చెప్పారు.

గత ఏడాది మాచ్‌ఖండ్, బలిమెల ఎగువన సీలేరు నుండి 315 మెగావాట్ల విద్యుత్ సరఫరా కాగా, అది ఇప్పుడు 150 మెగావాట్లకు తగ్గిందని ఆయన చెప్పారు.

కొత్తగూడెం థర్మల్ కేంద్రం మూడవ దశలో 220 మెగావాట్ల ఉత్పాదక శక్తిగల రెండు యూనిట్లు పని ప్రారంభించాయనుకుంటే, థర్మల్ కేంద్రాలలో సరఫరా 265 మెగావాట్లు మేరకు తగ్గిందనీ, ఈ పరిస్థితులలో కొరత కొన్నాళ్లపాటు కొనసాగక తప్పదనీ, కాపున వినియోగదార్లు కూడా సహకరించాలని శ్రీ రాజారాం వివరించారు.

వ్యవసాయదారుల అవసరాలు పదింపు చేసి, వారికి నిర్దిష్ట సమయాల తర్వాత కూడా విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేయవలసి వచ్చినా విద్యుచ్ఛక్తి మండలి అధికారులకు ఉత్తర్వులుజారీ చేయబడినవని మంత్రిచెప్పారు.

దిగువ సీలేరు కంట్రాక్టర్‌కు హెచ్చు చెల్లింపుపై దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : దిగువ సీలేరు జల విద్యుత్ ప్రాజెక్టులో టెంపుల్ రేస్ ఛానెల్ కంట్రాక్టర్‌కు 1973 లో 5 లక్షల రూపాయలు అదనంగా చెల్లించడం సమర్థనీయమా కాదా అనే విషయంపై బొంబాయికి చెందిన కన్సల్టింగ్ ఇంజనీర్ శ్రీ పి. ఎస్. మాన్ యిప్పుడు దర్యాప్తు చేస్తున్నారని, పది రోజుల్లో నివేదిక రాగలదని ఆశిస్తున్నానని విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జి. రాజారాం నేటి ఉదయం శాసన సభలో చెప్పారు.

ఆ కాంట్రాక్టరుకు 9,86,230 రూపాయలు చెల్లించవలసి వుండగా 14,36,174 రూపాయలు చెల్లించడం జరిగింది. నిఘా విభాగం అధికారి 1974 లో ఈ విషయాన్ని విద్యుచ్ఛక్తి మండలికి తెలియజేశారని, శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి జవాబుగా మంత్రి తెలిపారు.

ఇప్పుడు శ్రీ మాన్ ఆ చెల్లింపులను పరిశీలిస్తారని మంత్రి చెప్పారు.

సవరించబడిన అంచనాలు లేకుండా సొమ్ము ఎలా మంజూరు చేశారని శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు.

గట్టిరాయి వుందని, ఎక్కువ మొత్తాన్ని కంట్రాక్టర్ కోరగా సూపరింటెండింగ్ ఇంజనీర్ పరిశీలించారని, తరువాత చీఫ్ ఇంజనీర్ తనిఖీ చేశారని, అనుపు మొత్తం చెల్లింపునకు చీఫ్ ఇంజనీర్ సిఫార్సు చేసిన తర్వాతనే విద్యుచ్ఛక్తి మండలి అంగీకరించిందని శ్రీ రాజారాం వివరించారు.

దర్యాప్తు నివేదిక అందిన తర్వాత తీసుకునే చర్యలు సభవారికి తెలుపుతామని మంత్రి హామీ యిచ్చారు.

విద్యుచ్ఛక్తి మండలిలో కొత్త ఉద్యోగాలు: మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : అయిదు లక్షల మందికి ఉద్యోగాలు సమకూర్చే రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి 350 మంది ఇంజనీరింగ్ పట్టభద్రులకు, మరో మంది డిప్లొమా అభ్యర్థులకు శిక్షణ ఇస్తోందనీ, వారందరినీ ఉద్యోగాలలో చేర్చుకోవడం జరుగుతుందనీ, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ జి. రాజారాం ఇవాళ ఉదయం శాసన సభలో తెలియ జేశారు.

ప్రశ్నోత్తరాల అనంతరం సభా నియమావళి 341వ నిబంధన క్రింద సర్వశ్రీ వీకటి పరశురామనాయుడు, సి. వి. జె. రావు, ఎ. శ్రీరాములు, ఎన్. శ్రీనివాసులురెడ్డి ఈ విషయపరాన్ని మంత్రి దృష్టికి తెచ్చి, 5 లక్షల మందికి ఉద్యోగాల సమకూర్చే క్రింద శిక్షణకు ఎంపిక చేసిన వారందరినీ ఉద్యోగాలలోకి తీసుకోవాలని కోరారు.

మంత్రి శ్రీ రాజారాం ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుతం జూనియర్ ఇంజనీర్ ఉద్యోగాలోకి 100 మందిని తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మిగిలిన వారిని పరీక్షణ జాబితాలోపెట్టి, ఖాళీలు వచ్చినప్పుడల్లా ఉద్యోగాలు యిస్తామని, ఎవరికీ అన్యాయం జరుగబోదని హామీ యిచ్చారు.

ప్రతి నిల్వల కొనుగోలుకు తోడ్పాటు: కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : రాష్ట్రంలో ప్రతి నిల్వల కొనుగోలుకు తోడ్పడవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు వర్కాటింగ్ శాఖామంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ఇవ్వాళ ఉదయం శాసన సభలో తెలియజేశారు.

ప్రశ్నోత్తరాల అనంతరం సభా కార్యక్రమంలోని 341, వ నిబంధన క్రింద శ్రీ నిష్టంకరరావు వెంకటరత్నం ప్రతి నిల్వల మూలంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తెచ్చారు.

మంత్రి శ్రీ మహేంద్రనాథ్ ఒక ప్రకటనచేస్తూ దిగుమతి విధానాల గురించి కూడా సూచించవలసిందని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు.

మధ్య దళారులను తొలగిస్తే ప్రతి రైతులకు మరి కొంత ధర లభించగలదన్న భావం ఆయన వ్యక్తపరచారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతులు సమస్వయం గ్రహించినదనీ, వారి నిల్వలు అమ్మకం చేస్తున్నట్లు చేసింపులు 8—11—74 న భారత ప్రభుత్వ ప్రత్యేకోపదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, సహకార మార్కెటింగ్ సమన్వయ ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేయబడినదన్నారు.

గత ఏడాదికంటే ప్రస్తుతం ప్రతి ధరలు ఆశక్తికరగా వున్నాయని మంత్రి అన్నారు.

ఉత్పత్తి పెరగడం, వ్యాపారులు సరఫరా నిధానం స్తంభింప జేయడం, ఫ్యూచర్సులకు సబ్సిడీ కోత వల్ల ధరలు తగ్గాయని శ్రీ మహేంద్రనాథ్ వివరించారు.

జనాభా సమేతం లేకపోతే క్రమబద్ధం చేయబడిన మార్కెట్‌లలో కొంత వేలు జరుగగలదని మంత్రి అన్నారు.

సౌదీ అరేబియా ఇంధనశాఖ మంత్రి షేక్ యమాని, క్రితం గురువారంనాడు భారత ప్రధానమంత్రి శ్రీమతి గాంధీని కలుసుకున్నారు.

కొత్తగూడెంలో పోలీసు దళాల పటిష్టత: ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11 : కొత్తగూడెంలో తగినంత బలంతో పోలీసు కంట్రోలు రూం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవ్వాళ ఉదయం శాసనసభలో తెలియజేశారు.

శ్రీ చేకూరి కాశయ్య (కాం) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, 16—1—75న బి ఎన్. టి. యు. సి.కి చెందిన ఇద్దరు కార్యకర్తలను ఎ. ఐ. టి. యు. సి.కి చెందిన వ్యక్తులు కొట్టినట్లు తెలియ జేశారు. గాయపడిన వారందరినీ ఖమ్మం ఆసుపత్రిలో చేర్చగా, ఒక వ్యక్తిని చికిత్సచేసి పంపివేశారని మరో వ్యక్తి ఇంకా చికిత్స పొందుతున్నాడని ముఖ్యమంత్రి చెప్పారు.

నిందితులలో అయిదుగురిని అరెస్టు చేశారని, మరో ఆరుగురు ఇంకా చిక్కలేదని ముఖ్యమంత్రి అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ యువకులను లాఠీలతో కొట్టి ఘన్నుచ్చ నేరమని తెలియని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ సంఘటనకు నెలరోజుల ముందు ఎ. జి. టి. యు. సి. వ్యక్తులు బి. ఎన్. టి. యు. సి.కి చెందిన ఇద్దరిని హత్య చేశారని, కొత్తగూడెంలో నూరాట పోటీకు స్థేషన్లు పుట్టగొడుతే, తగినంత పోలీసు బలగం లేదనీ శ్రీ కాశయ్య చెప్పారు.

తగినంత బలగంతో పోలీసు కంట్రోలు రూం ఏర్పాటు చేయబడుతుందని శ్రీ వెంగళరావు బదులు చెప్పారు.

శ్రీ నొహమా రజబలి (కమ్యూ) మాట్లాడుతూ తమ వర్గం చర్యలను కప్పిపుచ్చడానికి శ్రీ కాశయ్య ఈ ఫిర్యాదు చేశారని ఆరోపించారు. శ్రీ కాశయ్య మూతా ఈ ఆగడాలకు దిగుతోందని ఆయన విమర్శించారు.

దానిపై శ్రీ కాశయ్య కలిగించినవి శ్రీ రజబలి మూతా 1972 ఎన్నికలలో జలం తగ్గిపోయిందని ఈ దర్యలకు దిగుమన్నదని ఆరోపించారు. కమ్యూనిస్టు పార్టీ ఎందరు యువకులను లాఠీలతో కొట్టిన ఇచ్చారనీ ఇక్కడ రాష్ట్ర మంతటికీ విస్తరింపచేస్తున్నారని శ్రీ కాశయ్య అన్నారు.

పార్టీలో తమకు లేదా లేదనీ, ఎవరు ఆగడాలు సాగించినా ప్రభుత్వం సహించబోదని, శాంతిభద్రతలను కాపాడుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ప్రతి జిల్లాలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు

కాకినాడ, ఫిబ్రవరి 11: ప్రతి జిల్లాలోను పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభిస్తారని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావు యిక్కడ ప్రెస్క్లబ్ సమావేశంలో చెప్పారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంకు మూడు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలు మంజూరు చేయవలసిందిగా విశ్వవిద్యాలయాల విరాళ సంఘాన్ని కోరడం జరిగింది. గుంటూరు కేంద్రం కాక యీ మూడు కావాలన్నారు.

త్వరలో నూరు సంవత్సరాల ఉత్సవం జరుపుకోనున్న పి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్య విషయంకంగా ఎక్కువ ప్రోత్సాహం పొందనందుకు ఆయన ఆశ్చర్యం వ్యక్తపరచారు. కాకినాడ— రాజమండ్రి అభివృద్ధి చెందలేదన్నారు.

కాకినాడలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు ప్రారంభించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం సంకల్పించిందన్నారు. అయితే రాజమండ్రిలో ఉన్న కోర్సులు యిక్కడ ఉంచవన్నారు. కాకినాడలో పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం కోసం శక్తివంచన లేకుండా తోడ్పడగలమన్నారు. విశ్వవిద్యాలయాల విరాళ సంఘం యీ విషయాలు చర్చించడానికి బృందాలను పంపగలదన్నారు. ఆంధ్రప్రాంతంలో మరొక విశ్వవిద్యాలయం ఉండవలసిన ఆవశ్యకతను వివరించారు. జర్నలిజం కోర్సు పెట్టడం సాధ్యం కాదన్నారు.

పరీక్షా సంస్కరణల విషయం ప్రస్తావించారు. ప్రతి వారం పరీక్షలు ఉంటాయన్నారు. ఆరు నెలలు విద్య ఆరు నెలలు పరీక్షలలో తర్వీదు యిచ్చే కోర్సులు ప్రారంభిస్తామన్నారు. శ్రీ ఎన్. ఎన్. కృష్ణాజీ అధ్యక్షత వహించారు. పి. ఆర్. కళాశాలను పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రంగా చేయాలని కోరారు

సొసైటీ సభ్యుడు శ్రీ ఎం. ఎన్. రామసంజీవరావు మాట్లాడారు.

శ్రీ ముసుగంటి శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

వాణిజ్య పంటలపై ప్రత్యేక పన్ను: శాసనసభ ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11: వాణిజ్య పంటలపై ప్రత్యేక పన్నులు విధిస్తూ ఉన్న ఆర్డినెన్సు స్థానే ప్రభుత్వం తెచ్చిన బిల్లును శాసనసభ నేడు ఆమోదం తెలిపింది.

ఆర్డినెన్సును గట్టిస్తూ శ్రీ ఎ. శ్రీరాములు శ్రీ సి. వి. జె. రావు తెచ్చిన తీర్మానాలనుభవారు తిరస్కరించారు.

సభాపతి శ్రీ కేలాం దశరథరామారెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.

అయిదు ఎకరాలు అంతకు లోపు సన్నకారు గల వాణిజ్య పంటల భూములను దీని నుండి మినహాయించాలని ప్రతిపక్ష సభ్యులు తెలిపిన కోర్కెను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిరాకరించడంతోప్రతిపక్ష సభ్యులు సభనుండి నిష్క్రమించారు కొట్టారి లోటులు ఏడెనిమిది సంవత్సరాల వరకు కాపుమీద వచ్చు గనుక అటువంటివాటిని పన్ను నుండి మినహాయించాలని శ్రీ కుడుపూడి ప్రభాకరరావు తెలిపిన కోర్కెను ముఖ్యమంత్రి దోసకంటూ ఆ మాత్రం సందిగ్ధపు మేఘాలు మీదుగలే చూరిపోరాయిన్నారు.

సభనుండి నిష్క్రమించిన వారిలో శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీరావు, శ్రీమతి జె. ఈశ్వరీబాయ్, శ్రీవెంకటరత్నం, శ్రీ డి. వెంకటేశం, శ్రీ పి. జనార్దనరెడ్డి ప్రభృతులు 13 మంది ఉన్నారు.

రెవిన్యూమంత్రి బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ అయిదున ప్రజాళికలో పన్నులు లభికంగా సమకూర్చుకోవలసి ఉన్నదనీ పారిశ్రమ సంబంధాలకు ధరలు అధికంగా సమకూరుతున్నందున వ్యవసాయ రంగం పై ప్రభుత్వం ప్రణాళికలో పెట్టు పెట్టలేదనీ రైతులకు కొంత భారమైనా తప్పదని చెప్పారు రైతులకు న్యాయం జరిగేలా చూచడానికి కొంత సిబ్బందిని నియోగించగలమన్నారు.

—:o:—

ఉపరాష్ట్రపతి భువనేశ్వర్ రాక

భువనేశ్వర్, ఫిబ్రవరి 11 : ఉపరాష్ట్రపతి శ్రీ జి. డి. జత్తీ నేడు ప్రత్యేక విమానంలో సోర్ట్సుయల్ నుండి ఇక్కడికివచ్చారు.

ఆయనతోపాటు అండమాన్‌లో మూడు రోజులు పర్యటించిన కేంద్ర సమాచార శాఖా మంత్రి శ్రీ గుజ్రాల్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ జి.మురహరి,దేశీయాంగశాఖసహాయమంత్రి శ్రీ బడ్‌మేసాతా కూడా అదే విమానంలో తిరిగి వచ్చారు.

దేశ శ్రేయస్సు దృష్ట్యానే కాశ్మీర్‌పై ఒప్పందం: అఫ్జల్ బేగ్ వివరణ

శ్రీనగర్, ఫిబ్రవరి 11 : కాశ్మీర్ భావి భద్రతకు సంబంధించి ఒప్పందం మొత్తం దేశశ్రేయస్సు దృష్ట్యా జరుగుతున్నదని స్థానికులైన ఫ్రంటు అధ్యక్షులు మీర్జా అఫ్జల్‌బేగ్ నిన్న ఇక్కడ పురప్రముఖుల సమావేశంలోచెప్పారు.

ఈ ఒప్పందం ఒక పార్టీకేగాని, ఒక మతానికేగాని వ్యతిరేకంగా జరుగుతున్నది కాదని ఆయన చెప్పినట్లు, ప్రెస్ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఢిల్లీనుంచి శ్రీ బేగ్ తిరిగి వచ్చిన తర్వాత ఆయన బహిరంగ ప్రసంగం చేయడం ఇదే ప్రథమం.

కొన్ని నిర్బంధక శక్తులు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారంటూ, ప్రజలను కల్లోలం పరచడానికి వారు పనితంతులను వ్యాప్తి చేస్తున్నారనీ, ఈ శక్తులపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలనీ శ్రీ బేగ్ చెప్పారు. ఈ ఒప్పందంవల్ల జమ్ము, కాశ్మీర్‌కు, కేంద్రానికి మధ్య సత్సంబంధాలు పునాది నిర్మాణం పొందుతాయనీ రాజ్యాంగ సంబంధాలకు పునాది నిర్మాణం లోందనీ, ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందనీ అన్నారు.

కాశ్మీర్‌లోయలో శ్రీ బేగ్ నేటి నుండి మూడు రోజులపాటు పర్యటించి, రాష్ట్రంలో నిర్వహించే కొత్త పరిపాలన సరరిస్తారు.

కేరళ ఎన్. జి. ఓ. ల సమ్మె కొనసాగింపు

తిరువనంతపురం, ఫిబ్రవరి 11 : కరువు భత్యం పెంచాలని, ప్రావిడెంట్‌ఫండ్ బుణాలపై ఆంక్షల తొలగించాలని కోరుతూ ఫిబ్రవరి అయిదవ తేదీనుంచి కేరళ ప్రభుత్వం ఎన్. జి. వో.లతో కొందరు నిరవధికసమ్మె సాగిస్తున్నారు. ఈ సమ్మెను కొనసాగించాలని నిర్ణయించారు.

ప్రభుత్వం అనుకూలమైన దృక్పథం అవ

విశాఖపట్నంపోర్టుట్రస్టు

బొటర్ హార్బర్ ప్రాజెక్టు

టెండరు నోటీసు

నం. CE(P)/3/75

ప్రస్తుత స్టాక్ యార్డు నుండి కొత్త స్టాక్‌పైల్ ప్రాంతమునకు ఇదువఱకటిదనగా రవాణా చేసిలాట్టుకట్టేపనికి (అంచనావిలువ రు.6.00 లక్షలు) అనుభవంగల కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు కోరడమైనది. టెండర్లు అదే రోజు సా: 3.05 గంటలకు తెరువబడును. టెండరు డాకుమెంట్లు ఆఫీసు పనివేళలలో తేది : 10—3—75 వరకు మాత్రమే జారీ చేయుదురు. పై తెలియపర్చిన తేదీ, సమయమునకు తర్వాత టెండర్లు అంగీకరించబడవు. టెండరు ఫారములు జారీ చేయుటకు ముందు యిటువంటి పనులలో తమకు గల అనుభవమును తెలిపే ఋజువు పత్రములను టెండరర్లు దాఖలు చేయవలెను. టెండరు డాకుమెంట్లు జారీచేయుటకు లేక నిరాకరించుటకుగలహక్కు ఇంజినీర్-ఇన్-ఛార్జి వారికి గలదు.

అనర్హత గల టెండరర్లు రు. 50—00లు ఎస్. ఏ. & సి ఏ. ఒ. (ఆర్. ఇ. సెక్షన్) విశాఖపట్నం పోర్టుట్రస్టు (Allocation No. 777 / 51 / 02 / 01) కువెళ్లించి, ఛీదును దరఖాస్తుకు జతపర్చి చీఫ్ ఇంజినీర్ (ప్రాజెక్టు), అవుటర్ హార్బర్ ప్రాజెక్టు, విశాఖపట్నం పోర్టు ట్రస్టు, విశాఖపట్నం వారి నుండి టెండరు డాకుమెంట్లు పొందవలెను. డాకుమెంట్లు పోస్టుద్వారా పంపబడువలసినచో పోస్టల్ ఛార్జి నిమిత్తము అదనంగా రు. 10.00 చెల్లించ వలెను. టెండరు డాకుమెంట్లు ఖరీదును చెల్లించిన డబ్బు, పోస్టల్-ఛార్జీలు ఎట్టి పరిస్థితిలో తిరిగి యివ్వబడదు

చీఫ్ ఇంజినీర్ (పి)

అమ్మకము

కొత్త బట్టలు అమ్మకము

యిటీవల కంటెనీబద్దల టోకుగా ఖరీదు చేసిన టెర్లిన్, టెర్రికాటన్, సూటింగులు, షర్టింగులు, సిల్కు, పట్టు చీరలు, నైలాన్, వాయిల్, నేతబట్టలు వగైరా అతి నాణ్యమైన సరుకు యావత్తు చీరువాలు సహా విక్రయించ (యేక లాటుగా) బడును. కావలసిన వారు దిగువ చిరునామాదారువద్దకు వెళ్ళి తనిఖీ చేసుకునివివరములువగైరా మాట్లాడుకోవలెను.

(సం) కొప్పర్తి వెంకట్రామయ్య,
గొల్లవాని తిప్ప, భీమవరంతాలూకా.

ప్రకటన

ఆల్లోపతి మెడికల్ గైడ్స్

డా: రాజాచౌదరిగారి తెలుగు అనువాదాలు	
ఆల్లోపతిస్కిన్ & ఎనిమిక్ గైడ్	15.00
ఆల్లోపతి వెనీరియల్ & సెక్స్ డిసీజస్ రిఫరెన్స్ గైడ్	15.00
ఆ.ఇ.ఎన్.టి.హార్టు & కాస్ట్రిగైడ్	15.00
ఆల్లోపతి పేడియాట్రిక్స్ టానిక్స్ గైడ్	15.00
ఆల్లోపతి ఇంజక్షన్ రిఫరెన్స్ గైడ్	15.00
ఆల్లోపతి మెడికల్ మిర్రర్	15.00
ఆల్లోపతి మిక్చర్ గైడ్	15.00
ఆల్లోపతి నైద్య చింతామణి	15.00
బిడ్డలసంరక్షణ - వ్యాధులు-చికిత్సలు	15.00
అ.మెటీరియామెడికా జి.వి. రావు	15.00
ఆయుర్వేద ఆల్లోపతి మెడికల్‌గైడ్ రచన:జి.వి.రావు—డి.హెచ్. రావు	15.00
హోమియోపతి వస్తుగుణ దీపిక	15.00
వస్తుగుణచంద్రిక వె. వెం.	36.00

కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్
గ్రంథ ప్రకాశకులు : రాజమండ్రి.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

ప్రకటన

ఈ విశ్వవిద్యాలయం నిర్వహించే పరీక్షలకు పాఠ్య పుస్తకములుగా లేక పరిశీలనా గ్రంథములుగా నిర్ణయించుటకు పరిశీలనార్థము సదరు గ్రంథముల రచయితలు, ప్రచురణ కర్తల నుండి, సదరు పుస్తకముల ప్రతులను రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతికివారికి 30 ఏప్రియల్ 1975తేదికి మించకుండా దాఖలు చేయకోరడమైనది. ఈ విషయంతో ఆసక్తి గల వారు పైన పేర్కొనబడిన నిబంధనల ప్రతులను దరఖాస్తు పెట్టుకొని స్వంత చిరునామాప్రకారం, తగినన్ని స్టాంపులు అంటించిన కవరును పంపి రిజిస్ట్రార్ వారి నుండి పొందవచ్చును.

కె. వి. సాంబశివరావు,
రిజిస్ట్రార్—ఇన్—ఛార్జి,
యూనివర్శిటీ ఆఫీసు, తిరుపతి.
తేది : 1—2—75.

అనంతపురం మునిసిపాలిటి

టెండరు నోటీసు

ఇందుమూలముగా ప్రజల సమాచారము కొరకు ప్రకటించునది ఏమనగా, అనంతపురం పురపాలక సంఘము 31.1.1975 తేది గల నెం. 455 తీర్మానములో భవనముల మీద సాంవత్సరిక అద్దె విలువపై ప్రస్తుతము అమలులోనున్న అర్ధ సంవత్సరపు ఆస్తి పన్నులో భాగమయిన సాధారణ పనులకు పన్ను రేటును 4.50 శాతమునుండి 7.50 శాతమునకు మరియు ఆస్తి పన్నులో భాగమయిన దీపపు పన్ను రేటును 1.25శాతము నుండి 2.00 శాతమునకు 1.4.1975 నుండి పెంచుటకు వుద్దేశించడమైనది. సదరు వుద్దేశ్యముపై ఆక్షేపణలు ఏవయినా వున్న లిఖిత పూర్వకముగా కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసు, అనంతపురం మున్సిపాలిటీ వారికి ఈ ప్రకటన 'ఆంధ్రపత్రిక' దిన పత్రికలో ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా పంపుకొనవచ్చును. అట్టి ఆక్షేపణలను కౌన్సిలు వారిచే పరిశీలించబడును.

(సం) యం. ప్రసాదరావు,
కమీషనరు మరియు స్పెషల్ఆఫీసరు
మునిసిపల్ ఆఫీసు, అనంతపురం.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు

ఇంజినీరింగ్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

Creation of additional Back space (1) Providing H rd surface (2) Providing Customs Compound wall (3) Diversion of Drains and Construction of Culverts (4) Construction of Lavatry Block." పనులనిమిత్తం అను భవంగలకంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు కోరడమైనది. అంచనా విలువ రు.4,86,689/— టెండర్లు చీఫ్ ఇంజినీర్, విశాఖపట్నంపోర్టుట్రస్టు వారికి 6—3—1975 సా: 3 గంటలలోపు చేరవలెను. సదరు టెండర్లు అదే రోజు సా: 3.05 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షంలో టెండరు కమిటీచే తెరువబడును.

2. టెండరు ఫారములు స్పెసిఫికేషన్లు కావలసినవారు వాటిఖరీదుకు సెట్టు 1కి రు. 25—00 (ఇరవైయైదు రూపాయలు మాత్రం) ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు (రెవిన్యూ ఎస్టింగ్ సెక్షన్) వారికి ఏ పని రోజులో నైనను లాభంగా చెల్లించవలెను. ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసర్ వారి నుండి పొందిన కాష్‌రసీదును దరఖాస్తుకు జతపర్చి చీఫ్ ఇంజినీర్, విశాఖపట్నం పోర్టుట్రస్టువారికి టెండరు ఫారములకొరకు దాఖలు చేయవలెను. దరఖాస్తులలో (1) ఏ పని నిమిత్తము డబ్బు చెల్లించినది (2) టెండరు పెట్టుతున్న కంట్రాక్టరు పేరు, (3) అతని చిరునామా తప్పక వ్రాయవలెను.

3. టెండరు ఫారముల ఖరీదు మని ఆర్డరు ద్వారా పంపినట్లయితే, ఏ పని నిమిత్తము టెండరు ఫారములు కావలసినది స్పష్టంగా మనిఆర్డరు కూపనుపై వ్రాయవలెను. స్పష్టంగా వివరములు తెలియపర్చనపుడు టెండరు ఫారములు జారీ చేయుటకు వీలుపడక పోవచ్చును. అందుకు పోర్టు ట్రస్టు బాధ్యత వహించదు.

4. టెండర్లు తెరచుటకు నిర్ణయించిన రోజున టెండరు పత్రములు జారీ చేయబడవు.

5. గడచిన మూడు సంవత్సరముల లోనూ యిటువంటి పనులను నుమారు బడుజర్కల రూపాయల విలువకు తగ్గని వాటిని నిర్వహించిన అనుభవము వున్నట్లు టెండరర్లు తగు రుజువుపత్రములు దాఖలు చేయవలెను. ఈ సమాచారమును టెండరు ఫారము కొరకు పంపే దరఖాస్తుకు కూడా జత పర్చి పంపవలెను. ఆ విధంగా పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు మరియు చెల్లించిన డబ్బు వాపసు యివ్వరు.

6. పై నిబంధనలకు లోబడక, ఏ కారణములు చూపకుండానే ఏ టెండరు దార్లకుగాని టెండరు ఫారములు జారీచేయకుండావుండే హక్కును చీఫ్ ఇంజినీర్ వారు కలిగియున్నారు.

చీఫ్ ఇంజినీర్.
విశాఖపట్నం పోర్టుట్రస్టు

---

24 న అబ్దుల్లా అధికార స్వీకారం: తొలిగా ముగ్గురితో మంత్రివర్గం ఏర్పాటు

న్యూఢిల్లి, ఫిబ్రవరి 10 : షేక్‌అబ్దుల్లా ఈ నెల 24వ తేదీన జమ్మూ-కాశ్మీర్‌లో అధికారం స్వీకరిస్తారు.

ఫిబ్రవరి 20 న గాని 21న గాని ఈ బస్సందాన్ని గురించి పార్లమెంటులో లాంఛన పూర్వకంగా ప్రకటన జరగవచ్చు.

షేక్‌అబ్దుల్లా మంత్రివర్గంలో తొలుత ముగ్గురే మంత్రులుంటారు. వారిలో మీర్జా అఫ్‌జల్‌బేగ్, శ్రీ దేవిదాస్‌ఠాకూర్ (రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి), శ్రీ సోనందర్‌బేరీ (ప్రస్తుతం మంగోలియాలో భారత రాయబారి) వున్నారు. వీరెవ్వరూ రాష్ట్రశాసన సభ సభ్యులుకారు.

తమను గురించి "వజీర్—ఏ—ఆజం"గా పేర్కొనాలని షేక్ అబ్దుల్లా పట్టు బడుతున్నప్పటికీ ఒప్పందంలో ఆ ప్రస్తావన లేదు. ఇతర రాష్ట్రాలలో వున్న ముఖ్య మంత్రి అన్న పేరుకు ఆయన అంగీకరిస్తారని కేంద్రం యిప్పటికీ ఆశిస్తున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు పార్టీ పద్ధతుతో ఆయన అధికారాన్ని స్వీకరించినప్పటికీ ప్రస్తుతానికి మంత్రివర్గంలో దానికి ప్రాతినిధ్యం వుండదు. సయ్యద్‌మీర్‌ఖాసిం తీసుకొనదానికి, మరికొందరికి కేవలం బహిరయమంత్రులుగా తీసుకొనడానికి షేక్ సంసిద్ధత తెలిపారని, కాంగ్రెస్ పార్టీకి అవి రెండూ ఆమోదయోగ్యం కాలేదని చెప్పబడుతున్నది.

ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకుంటున్న సయ్యద్‌మీర్‌ఖాసిం కొంతకాలంవరకు, ఒప్పందం అమలులో షేక్‌కు, కాంగ్రెస్ పార్టీకి తోడ్పడుతూ వుంటారు.

రాష్ట్రంలో కాంగ్రెసును పటిష్టం చేయడానికి శ్రీఖాసింయిలోపికంగాకృషిచేస్తారు.

రాష్ట్రశాసన సభ రద్దు జరగదు. లిక్షణం ఎన్నికలు జరగవు. 1953 నుంచి జమ్మూ, కాశ్మీర్‌కు వర్తింపజేయబడుతున్న శాసనాలన్నీ జరగవు. ఉమ్మడి విషయాల్లో మార్పులు కేంద్రంతోసంప్రదించాక జరుగుతాయి.

మార్కొండపాడులో సాయుధ ముఠాచే రు. 32 వేల ఆస్తి చోరీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : పశ్చిమ గోదావరి జిల్లా, మార్కొండపాడుగ్రామంలో ఈ నెల 8 వ తేదీ రాత్రి 12 గంటలప్పుడు సాయుధులైన 8 మంది శ్రీ ఇమ్మాని సత్యనారాయణ ఇంటిలో ప్రవేశించి, ఇంటిలోని అయిదుగురు మగవారిని కొట్టి 32,800 రూపాయల మేరకు నెండి, బంగారు నగలు, నగదు దోచుకుపోయినట్లు, ఇక్కడ పోలీస్ ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

డ్రాయర్లు వేసుకుని వచ్చిన దొంగల వద్ద కత్తెలు, కత్తులు వుండినవని, వారు బలవంతంగా ముందు వాకిలిని తెరచి లోన ప్రవేశించారని, దరిమిలా లోపలివైపున ఇంటివాకిలికి తాళంవేసి దోపిడి ప్రారంభించారని, ఆడవాళ్ళవంటిపిడ ఉన్న నగలు దోచుకున్నారని తెలుస్తోంది.

శ్రీ ఇమ్మాని సత్యనారాయణ భార్య ఎలాగో వీధిలోకి పరిగెత్తి కేకలువేసే సరికి 31 మంది గ్రామస్థులు గుంపుచేరి ఆమె ఇంటి వద్దకు వెళ్ళగా ఇంటి ప్రధాన ద్వారం వద్ద వుండిన ముగ్గురు దొంగలు రాళ్ళు రువ్వారట. గ్రామస్థులు బయపడి ముందుకు పోలేకపోయేసరికి దొంగలు రైలుమార్గం వెంట పారిపోయారట.

దోపిడీ జరిగిన ఇల్లు గ్రామ సీమార్లలో రైలుమార్గానికి ఆనుకునే వుంది.

—:o:—

జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్రస్థాయి సమావేశాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : ఆంధ్రప్రదేశ్ జాతీయ సాహిత్య పరిషత్ ప్రథమ రాష్ట్రస్థాయి సమావేశాలు మార్చి 8,9 తేదీలలో జరుగు తున్నట్లు పరిషత్ కార్యాలయ కార్యదర్శి డాక్టర్. ముదిగొండ శివప్రసాద్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఈ సమావేశాలకు ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా ప్రొఫెసర్ ఖండవల్లి లక్ష్మీ రంజనం వ్యవహరిస్తారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ పి. ఎస్. ఆర్. అప్పారావు, శ్రీ రావూరు సత్యనారాయణ నియమింపబడ్డారు. కార్యదర్శిగా డాక్టర్ పి. సి. లాల్ వ్యవహరిస్తారు.

చీరాల మునిసిపాలిటి

టెండరు నోటీసు

తేది 28—2—1975 సాయంత్రము 4.00 గంటలవరకు లూప దిగువనుదుపారించిన పనుల కొరకు సీల్డు టెండర్లు మునిసిపల్ కమిషనరు గారిచే గాని లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని తీసుకొనబడి అదే రోజు సాయంత్రము 4.05 లకు హాజరు కాబడిన రిజిస్టరు కాంట్రాక్టర్ల సమక్షమున తెరవబడును. టెండరు షెడ్యూళ్ళు ఖరీదు యితర వివరములు ఆఫీసు పనివేయు కాలములో మునిసిపల్ యింజినీరు గారిఆఫీసు నుండి తెలిసికొనవచ్చును.

పనుల వివరము.

1) మొత్తం రోడ్డు పనులు— 4 ఎస్టిమేటు మొత్తం రు. 56100/— ధరావత్తు మొత్తం రు. 2806/— షెడ్యూళ్ళ ఖరీదు ఒక్కొక్క పనికి రు. 10—50.

2) 7 షెడ్డు రూములు కట్టుట. ఎస్టిమేటు విలువ రు. 46,100/— ధరావత్తు మొత్తం రు. 2305/— షెడ్యూలు ఖరీదు రు. 25.50.

(సం.) పి. బాలకృష్ణారావు,
కమీషనరు.

తెనాలి మునిసిపాలిటి

టెండరు నోటీసు Roc. No. 6209/74-E1 Dt. 10-2-75.

ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు 28—2—75 వ తేదీ సాయంత్రము 4.00 గం. ల వరకు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రము 4.15 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు 27.2.75 వ తేదీ 3.00 గంటలలోపునకు టెండరు డిపాజిట్టు 28—2—75వ తేదీ 3.00 గంటల లోపున చెల్లించవలెను. టెండర్లు ఆమోదించు అధికారికి ఏ టెండరునైనను, అన్ని టెండర్లనైనను కారణము చూపకయే త్రోసివేయుచ్చు అధికారము గలదు. ఇతర వివరములు ఆఫీసు పనివేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వరుస నెంబరు	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	డిపాజిట్టు	షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయు కాలము
		రు.	రు.	రు.	
1.	చినరావూరులో ముక్కంటయ్య వీధికి తారు వేయుట	14900	375	10	2 నెలలు
2.	24 వ వార్డులో చెరువురోడ్డు పుత్తూరవైపు ఎస్.ఎస్.ఎన్. మునిసిపల్ హైస్కూలురోడ్డుకు తారువేయుట	8700	220	10	2 నెలలు
3.	చినరావూరులో సత్యనారాయణ పార్కు గేటు నుండి మునిసిపల్ వీధి జంక్షన్‌వరకు తారువేయుట	14800	375	10	2 నెలలు
4.	నాజరు పేటలోని కామిసెట్టి వారి వీధికి లక్ష్మీ నరసింహస్వామి వారి వీధి నుండి జంధ్యాలవారి వీధి వరకు రిపేరు చేయుట	11000	275	10	1 నెల
5.	8, 9 వార్డులలోని కోగంటి కోటయ్యవీధికి వెయిన్ రోడ్డులోని సిమెంటు రోడ్డు నుండి పోస్టు రోడ్డు వరకు తారువేయుట	14900	375	10	2 నెలలు
6.	5 వ వార్డులో కరేటివారి వీధికి తారు వేయుట	13800	345	10	2 నెలలు
7.	5 వ వార్డులో పినపాడు వెయిన్ రోడ్డుకు తారు వేయుట	14000	350	10	2 నెలలు
8.	21 వ వార్డులో కాటగడ్డవారి వీధిని మెరక చేసి రిపేరుచేయుట	11700	300	10	1 నెల
9.	పబ్లిక్ హెల్త్ సెక్షన్‌కు స్టేను బోర్డులు సరఫరా చేయుట.	600	15	3	1 నెల
10.	తిలక్ రోడ్డులో కె. వి.సుబ్బయ్య వీధి నుండి కైలాస భవనం వీధి వరకు సిమెంటుకాలువ నిర్మించుట.	12500	315	10	1 నెల

మునిసిపల్ ఆఫీసు
తెనాలి, ది.10.2.75.

(సం) ఎస్ బాలకృష్ణరావు
కమీషనరు & స్పెషల్ ఆఫీసరు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి !

అమ్మకము

మంచి రన్నింగ్ కండిషన్‌లో గల అలాయిలు ఇంజను 5H.R. Ruston NewType (Made in England) అమ్మకమునకు సిద్ధముగ వున్నది.వివరములకు, శ్రీయుత్ జి మదోహరరెడ్డి, కాకులపాడు(p.o)521106 గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా. పిన్ నెం: 85 (హనుమాన్ జంక్షన్)

పుస్తకములు

హోమియోపతి సౌలభ్యౌషధ శాస్త్రము

1. భా. వ్యాధికి ఏ ఔషధమునూహించుము
2. భా. ఔషధముయొక్క గుణ పర్యన్త.
3. భా. వ్యాధులకు ఉపయోగించు ఔషధము.

వెల రు. 6.50. పోస్టేజి అదనం

బాలసరస్వతి బుక్ డిపో, మద్రాసు—1

విశాఖపట్నం మునిసిపాలిటి

టెండరు నోటీసు

1975—76 సంవత్సరమునకు ఈ క్రింది స్టేషనరీ సామగ్రి సరఫరా చేయుట కొరకు సీలువేసిన టెండర్లను విశాఖపట్నం మునిసిపాలిటీ కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసర్‌వారు25—2—1975 సా. 4గంటల వరకు మునిసిపల్ ఆఫీసులో స్వీకరించెదరు.

(1) జనరల్ స్టేషనరీ సామగ్రి
(2) ఇంజినీరింగ్ స్టేషనరీ సామగ్రి
(3) టైపురైటింగ్ సామగ్రి
(4) ప్రింటింగ్ ఫారియు బైండింగ్‌సమలు

టెండరు ఫారములు, నిబంధనలను, పై ఒక్కొక్క అయిటమునకు రు. 4.00 (నాలుగు రూపాయలు వంతున) చెల్లించి 25—2—75 సా. 3 గంటల వరకు పనిరోజులలోఆఫీసు పనివేళలలో విశాఖపట్నం మునిసిపల్ ఆఫీసు నుండి పొందవచ్చును.

(సం) సి. డి. అ. రా.
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,

టెండరు - కమ్-అక్షన్ సేల్

లేలాండ్ కామెట్ మరియు టివింబి వాహనములు, స్క్రాప్ మెటీరియల్సు హైదరాబాద్, విద్యాధరపురం—విజయవాడనందు విక్రయించబడును.

టెండరు/వేలం అమ్మకమునకుగల బిడుములు

రేడియేటరు స్క్రాపు, గేర్ బాక్స్ పూర్తిగా, బేరింగులు, క్రాంక్ షాఫ్ మినియర్‌తో సహా, ఆల్ ఎం వి విడిభాగములు, ఎస్ ఐ పి స్పేర్సు, ప్రొఫెల్లర్ షాఫ్ట్, హీటెన్, అల్యూమినియం, స్ప్రింగు బ్లేడులు, ఎస్. ఎస్. స్క్రాపు, వాహనములు, ట్యూబులు, ప్లాస్టిక్ 900—20 లేలాండ్ కామెట్ ఇంజన్లు, నేట్ కేపరు, డీల్‌ఫుడ్,రబ్బర్ బుషింగ్ పాడరు,టైర్లు 900—20, 10 ప్లై, 12 ప్లై, 14 ప్లై, టైలాన్ టైర్లు, క్రాంక్ షాఫ్టులు, టి ఎం. సి. సిలిండరు హెడ్స్, ఇంజన్లు, ఖాళీ పీపాలు 205 లీటర్ల కెపాసిటీ గలవి, ఉపయోగించిన ఇంజన్ ఆయిల్ పీపాలు, ఉపయోగించిన ఇంజిన్ ఆయిల్.

వేలం అమ్మకమునకుగల బిడుములు

ఏర్ కంప్రెషన్, అల్యూమినియం అల్లాయ్, ఫిల్టర్ ఎలిమెంట్స్, స్టైల్ హాప్ సింగ్, బ్రేక్ డ్రమ్ములు, డిస్కులు, ఎలెక్ట్రికల్ పార్ట్సు, వివిధ సైజులలో గల ఖాళీ డ్రమ్ములు రియర్,అండ్‌ఫ్రంట్ హబ్సు, రాగి, ఇత్తడి, రియర్ అండ్ ఫ్రంటు బ్రాకెట్సు, లీకులు, పినియన్ షాఫ్ట్సు, మెయిన్ షాఫ్ట్సు, టూల్సు, టూల్బాక్సు, కార్డుబోర్డు, ప్లాస్టిక్, రబ్బరు పార్ట్సు వగైరా.

పై తెలిసిన వానిని ఉన్నవి ఉన్నట్లు యథాతథ స్థితిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ జనరల్ మేనేజరు వారి ఉత్తర్వుల ప్రకారం హైదరాబాదులో 25, 26 మార్చి 1975 తేదీలలోను, విజయవాడలో 28, 29 మార్చి 75 తేదీలలోను విక్రయించబడును.

పైన తెలిసిన తేదీలలో వేలము పూర్తికాని యెడల, ఆ తరువాత రోజులలో కొనసాగించబడి పూర్తి చేయబడును.

అమ్మకమునకు సంబంధించిన టెండరు ఫారములను రు 5—00 (అయిదు రూపాయలు మాత్రం) వంతున మని ఆర్డరు ద్వారా లేక లాభముగా చెల్లించి (తిరిగి ఇవ్వబడదు). హైదరాబాదులో గల వాహనములు, సామగ్రికి సంబంధించి స్టోర్సు ఆఫీసర్ (డిస్పోజల్స్) ఏ పి ఎస్ ఆర్ టి. సి. ముషీరాబాదు, హైదరాబాద్ వారినుంచీగాని, విజయవాడలో గల సామగ్రికి, వాహనములకు సంబంధించి స్టోర్సు ఆఫీసర్ (జనరల్), విద్యాధరపురం, విజయవాడ వారి నుంచీగాని తేది 5—3—1975 నుండి పొందవచ్చును.

సీలువేసిన టెండర్లు స్టోర్సు ఆఫీసరు (డిస్పోజల్స్), ఏ పి ఎస్ ఆర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాద్/స్టోర్సు ఆఫీసర్ (జనరల్), విజయవాడవారికి వేలం లోపున వేలం ప్రారంభమగుటకు 1 గంటముందుగా అందునట్లు, దాఖలు చేయవలెను.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు,
(జనరల్)
ఏ పి ఎస్ ఆర్ టి. సి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజినీర్ వారి కార్యాలయము

రహదార్లు మరియు భవనముల శాఖ, కడప సర్కిల్, కడప.

గ్రామ్సు : సూపరువేస్. ఫోన్ నెం. 318,

చిట్ టెండరు నోటీసు నెం. 6/D4/74-75 dt. 28—1—75

1. సీలువేసిన టెండర్లు లంపమ్ కాంట్రాక్టు పద్ధతిన రిజిస్టరు కాబడిన సివిల్ కాంట్రాక్టర్ల నుండి ఈ దిగువ కనపరచబడిన పనులకుగాను క్రింద కనపరచబడిన రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి రహదార్లు మరియు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడప వారిచే కడపలోయున్న వారి ఆఫీసులో 14—3—75 తేదీ సాయంత్రము 3—00 గంటల వరకు తీసుకొనబడును.

2. టెండర్లు అదే రోజు సాయంత్రము మూడు గంటల 30 నిమిషములకు రహదార్లు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు గాని, వారిచే నియమితురైన వారిచేగాని తెరువబడును.

3. ధరావత్తు లేకగాని, అవసరముగానివచ్చిన టెండర్లు త్రోసివేయబడును. ధరావత్తు పైకము బదిలీద్వారా స్టేట్‌బ్యాంకులో "K Deposits and Advances (a) Deposits not bearing interest major head 843-Civil Deposits (a) Revenue Deposits (c) Security Deposits". భాతాక్రింద అందుకు సంబంధించిన రహదార్లు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భాతాకు వచ్చునట్లు కట్టిన చలానాను టెండరుకు జతపరచవలయును. ధరావత్తు నోట్లు, చెక్కురూపములో నైనా, డిపాజిట్టురూపములో గాని, తక్కువ మొత్తము డిపాజిట్టు గాని టెండర్లతో జతపరచబడిన త్రోసివేయబడును.

4. టెండరర్లు వారిరేట్లు అంకెలలోను, అక్షరములలోను వ్రాయవలెను. ప్రతి ఐటము మొత్తము కూడవలెను

5. అదాయపుపన్ను సర్టిఫికేట్లు టెండరుకు జతపరచవలెను. టెండరు ఫారములకొరకు దరఖాస్తులు 4—3—75 తెదివరకు తీసుకొనబడును. అట్టి ధరఖాస్తులకు టెండరు ఫారములు రహదార్లు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడపవారి ఆఫీసులో6—3—75వ తేది నుండి 10—3—75 వ తేది వరకు పనిచేయు కాలములో ధరఖాస్తు దారులు స్వయముగా వచ్చిపొందవచ్చును పై కనపరచిన ఫారము ఖరీదు మొత్తము "882—Cash Remittances. P. W. III-O. R. Remittances" హెడ్డుకు రోడ్లు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి భాతాకుజమకట్టిన చలానా టెండరు ఫారముల దరఖాస్తుకు తప్పక జతపరచవలెను లేనియెడల టెండరు ఫారములు ఇవ్వబడవు. ఈ మొత్తము ఏ సందర్భములో నైనను వాపసు యివ్వబడదు. ఏ కారణముచేతగాని ఒక టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని త్రోసివేయుటకు రహదార్లు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు హక్కు కలిగియుందురు. టెండరు ఫారములు ఎట్టి పరిస్థితులలోను పోస్టుద్వారా పంపబడవు.

వరుస నెంబరు	పని పేరు	ధరావత్తు సొమ్ము: చలానాగాని క్రాస్‌డ్ డిమాండు డ్రాఫ్టు రూపములో	ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ రూపములో	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భాతాకు కట్ట వలసినది	టెండరు ఫారము ఖరీదు ప్లస్ న్యాపారపుపన్ను	కాంట్రాక్టు కాలము	అర్హతగల రిజిస్టర్డ్ కాంట్రాక్టరు
1	2	3	4	5	6	7	8
1.	గుడియాత్తం—వి.కోటలోడ్డు కి.మీ.73/0 నుంచి77/6 వరకు తారుపని చేయుట.	రూ 1740	రూ 1160	చిత్తూరు	రూ. పై 52—13	9 నెలలు	క్లాసు III ఆపై తరగతులు
2.	చిత్తూరు—అరగొండరోడ్డు కి.మీ. 4/0 నుంచి8/0వరకూ తారుపని చేయుట	2280	1510	చిత్తూరు	52—13	9 నెలలు	"
3.	ముడివీడు—పెద్దనూంద్యం రోడ్డుకి.మీ. 3/0 నుండి 10/0 వరకూతారుపనిచేయుట	2400	1600	చిత్తూరు	52—13	9 నెలలు	"
4.	నగిరి—నాగలాపురం రోడ్డుకి.మీ.0/0నుంచి 3/2 వరకు మెటలుపరచి తారుపనిచేయుట.	2580	1720	తిరుపతి	52—13	12 నెలలు	"
5.	పుంగనూరు —పులిచెర్ల—చిన్నగొట్టి గల్లు రోడ్డు కి.మీ. 58/0 నుంచి 68/0 వరకు తారుపని చేయుట.	3170	2110	తిరుపతి	52—13	12 నెలలు	"
6.	సేర్పేడు—చెన్నూరు రోడ్డు కి. మీ.20/0 నుండి 25/2 వరకూ తారుపనిచేయుట	2100	1400	తిరుపతి	52—13	9 నెలలు	"
7.	పుత్తూరు—సత్యవీడు రోడ్డు కి.మీ. 45/0 నుండి 50/2 వరకూ తారుపని చేయుట	1980	1320	తిరుపతి	52—13	9 నెలలు	"
8.	ఆర్కోణం—రేణిగుంట—కడపరోడ్డు కి.మీ 78/0 నుండి 84/0 వరకూ తారుపని చేయుట.	2570	1710	తిరుపతి	52—13	9 నెలలు	"
9.	కడపజిల్లాకొత్త కోర్టునందు అదనపుభవనములనిర్మాణము.జిల్లాకోర్టుభవనముమొదటి అంతస్తుపై రెండు ఆఫీసు గదులు, రెండు కోర్టు హాలులు, చేంబరు గదులతో సహా నిర్మాణము చేయుట.	3600	2400	కడప	72—98	12 నెలలు	"

షరా :— టెండర్లు బ్యాంకు గ్యారంటీ ఏ కారణముచేతనైనను జతపరచని పక్షములో, ధరావత్తు మొత్తము (3 మరియు 4 కాలములో తెలుపబడిన సొమ్ము) చలానా రూపములో రెవిన్యూ డిపాజిట్టు క్రింద మకట్టి టెండరుకు జతపరచవలెను.

(సం) హెచ్ రాఘవేంద్రరావు
సూపరింటెండింగ్ ఇంజనీరు,
రహదార్లు మరియు భవనములశాఖ
కడప సర్కిలు—కడప.

D I.P.R. & T. 170/Advt/75

ఇరాన్ సేనలపై ఇరాక్ దళాల దాడి

టెహరాన్, ఫిబ్రవరి 11: ఇరాక్ సైనిక దళాలు మొన్న ఇరాన్ సైనిక దళాలపై టాంకులు, భారీ శతఘ్నులు మరి తుపాకులతో దాడులు జరిపాయని, అయితే ఇరాన్ సేనలు ఈ దాడిని త్రిప్పి కొట్టాయని పార్స్ వార్తాసంస్థ తెలియజేసింది.

ఎన్నికల విధానంలో సంస్కరణలు: చాగ్లా సూచన

బొంబాయి, ఫిబ్రవరి 11 : దేశంలో ప్రజాస్వామ్యం మనుగడకు ఎన్నికల విధానంలో సంస్కరణలు ఎంతో అవసరమని మాజీ విదేశాంగ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా చెప్పారు.

జిల్లా లోటరీ వార్షిక సమావేశంలో శ్రీ చాగ్లా నిన్న మాట్లాడుతూ అభ్యర్థి, పార్టీ పెట్టే ఎన్నికల ఖర్చులపై పరిమితిని విధించాలన్నారు. తన అభ్యర్థులపై పార్టీ పెట్టేఖర్చు పరిమితికి లోబడి ఉండాలన్నారు. ఏ అభ్యర్థికి గాని, పార్టీకిగాని, వ్యక్తులు, సంస్థలు ఇచ్చే విరాళాలపై స్వతంత్ర పరిమితిని విధించాలని, విరాళాలను ఎన్నికల సంఘానికి తెలియ జేయాలని, వారు విరాళాలను బహిరంగంచేయాలని శ్రీ చాగ్లా అన్నారు.

భారత ప్రధాన న్యాయమూర్తిని, న్యాయమూర్తుల బృందాన్ని, ప్రతిపక్ష నాయకులను సంప్రదించి ఎన్నికల కమీషనర్‌ను ప్రభుత్వం నియమించాలని శ్రీ చాగ్లా సూచించారు. ఎన్నికల కమీషనర్ పదవీ విరమణ తర్వాత కమీషన్ బదేంళ్లపాటు అర్హత ఉండే ఉద్యోగాలను చేయడానికి వీలులేకుండా చేయాలన్నారు. ఇందువల్ల ఎన్నికల యంత్రాంగం స్వతంత్రంగా వ్యవహరించ గలదన్నారు. ఎన్నికల వివాదాలను పరిష్కరించడానికి ప్రత్యేక కోర్టులను నియమించాలనీ, వీటి నిర్ణయాలు ఖరారయినవిగా ఉండాలనీ శ్రీ చాగ్లా అన్నారు. ప్రస్తుతం ఈ కేసులు హైకోర్టులలోను, సుప్రీంకోర్టులోను పరిష్కారం కావడానికి చాలా వ్యవధి పడుతోంది.



క్రితం గురువారంనాడు న్యూఢిల్లీలో కామన్వెల్త్ అక్కౌంటెంట్ల సమావేశానికి రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ చిత్రంలో ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. కె. ఖన్నా, ఛార్టర్డ్ అక్కౌంటెంట్స్ సంస్థ అధ్యక్షుడు ఎస్.సి.కృష్ణన్‌కూడా ఉన్నారు.

పాక్‌కు అమెరికా ఆయుధ సప్లయి : భుట్టో ఆశాభావం

న్యూయార్క్, ఫిబ్రవరి 11 : "తుది నిర్ణయం ఇంకా తీసుకోబడకపోయినా" తమదేశానికి ఆయుధ సరఫరాపై నిషేధాన్ని అమెరికా ఎత్తివేయగలదని తాను ఆశిస్తున్నట్టు పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో చెప్పారు.

వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ఫోర్డుతో తాను ఫలప్రదమైన చర్చలు జరిపినట్టు శ్రీ భుట్టో తెలిపారు. అమెరికానుంచి తాను ఏ రకం ఆయుధాలు పొందగోరుతున్నదీ ఇప్పుడే చెప్పడం కష్టమని, ప్రధానంగా తమ దేశ రక్షణకు కావలసిన ఆయుధాలనుకోరగలమని తాము స్పష్టంచేసివున్నామని ఆయన అన్నారు.

అయితే తమ దేశానికి ఆయుధ సప్లయిపై నిషేధం ఎత్తివేయబడేటప్పుడు మాత్రమే దానికి వాషింగ్టన్‌లో తాను ప్రధానంగా కృషి చేసినట్టు శ్రీ భుట్టో వివరించారు.

స్వదేశానికి జయులుదెరివేళ్లేముందు ఎ.బి.సి. టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయనమాట్లాడుతూ "పాకిస్తాన్ తేలికగా ప్రమాదానికి గురిఅయ్యే అవకాశాల గల ప్రాంతమైనందు" కారణంగా దీనికి అమెరికా ఆయుధాలను సప్లయిచేయడం సమర్థనీయమని" ఆయన పేర్కొంటూ, ఇరాన్‌కు ఆయుధాలు సప్లయి చేయడం అవసరమని భావించబడినప్పుడు పాకిస్తాన్ విషయంలో కూడా అదే పద్ధతి అనుసరణీయమని అన్నారు.

భారత్ ఎప్పుడూ పాకిస్తాన్‌కు పొరుగు దేశంగానే, అప్పటికీ పాకిస్తాన్‌కు శత్రువు కాకపోయినా ఒ దేశంలో పాకిస్తాన్‌కు విధేయులు కలవని ఆయన అన్నారు.

సూపర్ మార్కెట్ పేరుమీద మోసం

తిరుచిరాపల్లి, ఫిబ్రవరి 11: బెంగుళూరుకు చెందిన విద్యుద్దీపాల ఫ్యాక్టరీ తాలూకు మద్రాసు బ్రాంచీని ఒరొకరి పేరు మీద రు. 3రు వేలు మేరకు మోసం చేసినట్లు బయటపడింది. ఇక్కడి చింతామణి సూపరు మార్కెట్ పేరు మీద ఎలక్ట్రిక్ బల్బులు కావాలని టెలిగ్రాఫిక్ ఆర్డరు రావడమే కాదు, ఆ ప్రకారం లారీ మీద ఆ సరుకు రాగానే ఒక వ్యక్తి తాను సూపర్‌మార్కెట్ కార్యదర్శినని చెప్పి సరుకును బట్వాడా తీసుకోవడం జరిగింది.

ఈ కంపెనీ మద్రాసు బ్రాంచి మేనేజరు ఈ విషయాన్ని విలేకరులకు ఇక్కడ వెల్లడించారు. ఆయన ఇక్కడికి వచ్చి సూపర్ మార్కెట్ వారిని సొమ్ము అడగ్గా, తాము అసలు సరుకునకు ఆర్డరు యివ్వలేదన్నప్పుడు ఈ మోసం సంగతి బయటపడింది. సూపర్‌మార్కెట్ రబ్బరు స్టాంపును వినియోగించుకొని, లారీల ఆఫీసు నుంచి సరుకు తీసుకొని ఎడ్డ బండ్లలో ఎక్కించుకొని వెళ్లినట్లు తెలియవచ్చింది. స్థానిక పోలీసులు కేసు రిజిస్టరు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బడుగు దేశాలలో ప్రభుత్వ రంగ విస్తరణ కష్టసాధ్యం

— గాల్‌బ్రెత్ వివరణ

అహమ్మదాబాద్, ఫిబ్రవరి11: సోషలిజాన్ని బడుగు దేశాలలో కంటే, అభివృద్ధి చెందిన దేశాలలోనే అమలులోకి తేవడం సాధ్యపడుతుందని ప్రొఫెసర్ కెనెత్ గాల్‌బ్రెత్ చెప్పారు.

ఈయన భారత్‌లో లోగడ అమెరికా రాయబారిగా పనిచేశారు.

మొన్న ఇక్కడ ఒక సమావేశంలో 'సంపన్న, పేద దేశాలలో సోషలిజం' అనే అంశంపై మాట్లాడుతూ, రష్యా, చైనా వంటి దేశాలలో సిద్ధాంతరీత్యా ప్రైవేట్ వ్యాపారాన్ని రద్దు చేశారని అమెరికాలోను, ఐరోపా దేశాలలోను ప్రభుత్వ యాజమాన్యమనేదే పనికి రాదన్న భావం కలదని, ఇవి రెండూ పరస్పర వైరుధ్యం గల తీవ్ర భావాలని అన్నారు.

విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఏది ఉత్తమమైన మార్గమో, ఏది ప్రజలకు ఎక్కువ మేలు కలుగజేస్తుందో ఆలోచించాలని, ఉత్పత్తుల పెరుగుదలలోనే గాక, రాబడి పంపిణీ అధికారం, గౌరవ ప్రతిష్ఠలు కాపాడబడటం వంటి అంశాలను కూడా దృష్టిలో పెట్టుకునే ప్రజా సంక్షేమాన్ని గురించి మార్గాన్ని ఆలోచించుకోవాలని ఈ అంశాల వల్ల సామ్రాజ్యవాద ధోరణికి ఆస్కారం ఉండదని గాల్‌బ్రెత్ వివరించారు.

పాశ్చాత్య పారిశ్రామిక సమాజాలలో ప్రభుత్వ చర్యలకు పరిపాలనా సంబంధమైన అదుపు ఖర్చులేవీ పెద్దగా రావని, పైగా అమెరికాలో ఇందుకు అవసరమయిన ప్రభుత్వాంగం విస్తృతంగా ఉన్నదని, కాగా, భారత్‌లో ఇందుకు భిన్నంగా ప్రభుత్వ రంగం ఏ కొత్త చర్య తీసుకున్నా కొత్త భారం తోడవుతున్నదని, భారత్‌లో ఇప్పటికే పరిపాలనా యంత్రాంగం అమితభారంతో నున్నదని, కొత్తగా ప్రభుత్వ రంగంలో చర్యలు తీసుకుంటే వాటిని సమర్థవంతంగా నిర్వహించగల శక్తి యంత్రాంగానికి లేదని ఆయన అన్నారు.

ఎగుమతుల వృద్ధికి దీక్షతో కృషి : రాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : మన వస్తువులకు విదేశాలలో మార్కెట్‌లను సంపాదించడానికి భారతీయ పారిశ్రామికవేత్తలు దీక్షతో పని చేయాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

భారతీయ ఇంజనీరింగ్ హాణిజ్య సంఘాలు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేస్తూ, మన ఎగుమతి వాణిజ్యం పరిమాణాన్ని పెంచవలసిన అవసరం ఎక్కువగా వున్న సమయంలో ఇది జరగడం ముదావహమన్నారు. ఇతర వర్ధమాన దేశాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంబాసంప్రతింపుల సేవలను అందజేయడం ద్వారా ఆ దేశాల ప్రగతి కృషిలో భారతదేశం కూడా భాగస్వామ్యం వహించవచ్చునని ఆయన చెప్పారు.

భారతీయ ఇంజనీరింగ్ పరిశ్రమలసంఘం అధ్యక్షుడు శ్రీ పి. కె. నందా స్వాగతంపలికారు.

ప్రత్యక్ష చర్యకు కేరళ ప్రయివేట్ టీచర్ల నిర్ణయం

ఆలెప్పీ, ఫిబ్రవరి 11: ఈ నెల 20 నుంచి నిరవధిక సమ్మె సహా ప్రత్యక్ష చర్య కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జరపాలన్న నిర్ణయాన్ని అమలు చేయాలని కేరళ ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం నిశ్చయించింది. ఈ కార్యక్రమం నిర్వహణకు నాలుగు ఉపాధ్యాయ సంఘాలు కలిసి సంయుక్త కార్యాచరణ మండలిని ఏర్పాటు చేసుకున్నాయి. ఈ సంఘంలో సుమారు లక్షమంది ఉపాధ్యాయులు ఉన్నారు.

పుష్కలమైన శక్తి
పుష్కలమైన పంటలు

VIKTAS

కోటా
ఎలెక్ట్రిక్ పంప్‌సెట్‌తో

- దాదాపు, ఎన్నో గంటల కాలము పనిచేసేలా తయారుచేయబడినది.
- చిట్టముగా ఉంటుంది, ధక్కాముక్కీలను తట్టుకొంటుంది, మరియు పొదుపైనది.
- నిమిషమునకు 451 నుంచి 3825 లీటర్ల నీటిని సరఫరాచేయగలదు.

కోటామోనోబ్లాక్ పంప్ సెట్లు
కూడ లభిస్తున్నాయి.

వాల్టాస్ వారి మరియు వారి దేశమంతటాగల డీలర్ల సమ్మతమైన అమ్మకము తరువాత సర్వీసు లభిస్తుంది.

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్
ఆగ్రో—ఇంజనీరింగ్ ప్రాడక్ట్స్ డివిజన్
బొంబాయి 400 038 . కలకత్తా . మద్రాసు . న్యూ ఢిల్లీ . బెంగుళూరు . లక్నో . పాట్నా . అహ్మదాబాద్ . సికింద్రాబాద్ . కార్నాల్ . భోపాల్ . కైపూర్ . జంషెడ్‌పూర్.

వాల్టాస్—పుష్కలమైన, నాణ్యమైన పంటలు పండించుకొనుటలో వ్యవసాయదారులకు సహాయపడుతోంది.

డీలర్లు : ఆటో డీజల్ వర్క్స్, తాడేపల్లిగూడెం, శ్రీ గోపాల్ ఆటో సర్వీసెస్, పల్లకాయ్ వీధి, కాకినాడ-1, గరపాటిగారేజ్ (1959), గాంధినగర్, విజయవాడ-3 బాలాజీ ఎజన్సీస్ & ఇండస్ట్రీస్, స్టేషన్‌హవుస్ పేట, నెల్లూరు-2, మాధురి మోటార్, బి-1-59/60, బషీర్‌బాగ్, హైదరాబాద్-1, మాగంటి మోటార్స్, (ట్రాక్టర్స్ డివిజన్, మంగళగిరి రోడ్, గుంటూరు. శ్రీ శాంతి ట్రేడింగ్ కంపెనీ, బస్‌స్టాండుసమీపం కర్నూలు. మహేష్ ఇంజనీరింగ్ కంపెనీ. మెయిన్ రోడ్, ఆదోని. రాజ్యలక్ష్మి ట్రేడర్స్' దేవి రోడ్, విజాయాబాద్.

ఇది బడ్జెట్ నెల
ధరపెరిగేముందు
త్వరపడండి!



ఫిబ్రవరి నెల ఏర్‌కండిషనర్ కొనే నెల.పన్నులు హెచ్చే ముందు త్వరపడండి!

అక్కైర్ Accaire

ఏర్‌కండిషనర్ 1 ఉన్ను, 1½ ఉన్ను

ప్రగతిని పెంచే-ప్రతి వస్తువులకు
పద్మజ కమర్షియల్ కార్పొరేషన్

- 'ప్రతు నిలయం' లబ్బీపేట, బందర్ రోడు, విజయవాడ. పోను: 74060
- క్రొత్తపేట, గుంటూరు. ఫోన్: 20871
- మెయిన్ రోడు, రాజమండ్రి. పోను: 2359
- జి. ఎన్. టి. రోడు, నవర్‌పేట, ఏలూరు. పోను: 476
- సుభాష్‌చంద్రబోస్ రోడు, కాకినాడ. పోను: 924
- ఎన్. టి. రోడు, డాబా గార్డెన్స్, విశాఖపట్నం. పోను: 5559

ADWAVE/PCC244

సమాజ సంపద సమృద్ధిగల విజయవాడ మండలం
ఇప్పుడు పారిశ్రామిక యంత్రసమృద్ధితో విలసిల్లుతుంది —
ఇందుకు చెప్పుకోవలసింది ఎ పి ఎస్ ఎఫ్ ఐ ఎన్ సి

విజయవాడలో ఎ.పి.ఎస్.ఎఫ్.ఐ.ఎన్.సి. ఒక కొత్త శాఖ తెరవడంతో

వ్యవసాయ సంపద సమృద్ధిగా గల కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు త్వరలోనే కొత్తరకం పారిశ్రామిక పంటలు పండించబోతున్నాయి: వరి, పత్తి, పొగాకు మొదలు ఎరువులూ, రసాయనాలూ, క్రిమి సంహారకాల వరకూ - నిజానికి ఎన్నెన్నో రకాల పరిశ్రమలకు అనంతమైన అవకాశాలు ఎదురుచూస్తున్నాయి.

మార్పుచెందే యీ పరిణామానికి చేయూత ఇస్తున్నది
ఎ.పి.ఎస్.ఎఫ్.ఐ.ఎన్.సి.

ఈ మండలంలో స్వావలంబన వృత్తి చేపట్టేవారికి అవసరమైన సలహా సహకారాలూ, ఆర్థిక సహాయమూ అందచేసేందుకు - ఈనాడు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ, విజయవాడలో ఒక శాఖను తెరవబోతున్నది:

విదేశమారక ఋణాలతోసహా ఫిక్సెడ్ ఎసెట్లకు కావలసిన డబ్బు సమకూర్చడం; భారత దేశంలో కొనే యంత్రపరికరాలమీద ఉత్తరోత్తరా చెల్లింపులకు హామీ ఉండటం; ఆంధ్రప్రదేశ్‌లో వొక పరిశ్రమ స్థాపించదలచుకునే వారెవరికైనా సరే, మూలధనాల విషయంలో (కాపిటల్ ఇస్యూస్) అండర్‌రైటింగ్ సౌకర్యం ఇవ్వడం.

వెనకపడ్డ ప్రాంతాలలో పరిశ్రమలకు సులభ పద్ధతి ఋణాలు ఇవ్వడం; చిన్నరకం పరిశ్రమలకు తక్కువ వడ్డీ రేటు సౌకర్యాలు; సాంకేతిక ప్రవీణులకు ప్రోత్సాహాలివ్వడం - ఇంకా ఇటువంటివెన్నో ప్రోత్సాహక పథకాలు.

పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రగతి పథానికి వయనించే సంస్థ!
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

5-9-194, చిరాగ్-అలీ లేన్, హైద్రాబాద్ ● 30-15-67, డాబా గార్డెన్స్, విశాఖపట్నం. 543, బాలాజీ కాలనీ, తిరుపతి ● 3-1-36, కాకతీయ కాలనీ, హనుమకొండ, వరంగల్. 29-19-20, డోర్నకల్ మిషన్ రోడ్, సూర్యారావు పేట, విజయవాడ - 2.

APSFINC



Kiron-APSFINC-5

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. మాఘ శు. పాడ్యమి:
1975 వ సం. ఫిబ్రవరి 12 బుధవారం బుధ. శుద్ధ పాడ్యమి: ప. 1.18, శతభిష: తె. 6.35. వర్జ్యం: ప. 11.42 మొదలు 1.30 వరకు.

1975 వ సం. ఫిబ్రవరి 13 గురువారం గురు: శు. విదియ:ప. 3.50, పూర్వాభాద్ర: 24.00, వర్జ్యం: ప. 1.46 మొదలు 3.34 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నెరవర ఉపకియము తన మనంబునకుం దో
చొరుంకు నవి పేయకునికి
పరాయణము పరమ ధర్మపథముం కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. మాఘ శు. పాడ్యమి:
బుధవారం

పాకిస్తాన్‌లో తిరిగి అలజడి

—:o:—

వాయువ్య సరిహద్దు రాష్ట్ర హోంమంత్రి శ్రీ హయత్ మహ్మద్‌ఖాన్ షేర్పావో రాష్ట్ర రాజధాని పెషావర్‌లో హత్యగావింపబడటం, పాక్ ప్రభుత్వ వర్గాలకు దిగ్భ్రాంతి కలిగించి ఉండవచ్చు కాని అక్కడ పరిస్థితులు గమనిస్తున్న వారెవరికీ ఈ సంఘటన ఆశ్చర్యం కలిగించక పోవడంలో వింతలేదు ఇప్పటికి మూడు సంవత్సరాలుగా ఆ రాష్ట్రంలో దౌర్జన్య చర్యలు, బాంబు ప్రయోగాలు పరిపాటియై పోయినవి. ఈ హయత్ ఖాన్ ఇంటిపైన లోగడ రెండు పర్యాయాలు బాంబులు ప్రయోగించడం, అదృష్టవశాత్తు అప్పటికి ఆయన తప్పించుకొనడం తెలిసినదే. ఒక వైపున ఫక్తూన్ ఉద్యమం, మరో వైపున బలూచీతెగల తిరుగుబాటు కొనసాగడం, వీటివి అణచేందుకు పాక్ ప్రభుత్వం పెద్దఎత్తున సైనిక బలాలను ప్రయోగించడం ఇవన్నీ కూడా హింసా ప్రవృత్తిని రెచ్చగొట్టి వాతావరణాన్ని కలుషితం చేశాయి. ఇటువంటి వాతావరణంలో హింసా కృత్యాలకు విచక్షణ అనేది ఉండదు.

దీనికంతటికి కారకులు భుట్టోయేనడంలోసందేహంలేదు. వాయువ్య సరిహద్దు రాష్ట్రం, బలూచిస్తాన్‌లలో జాతీయ అవామీ లీగ్ అత్యధిక మెజారిటీ సాధించి ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం— అంటే పాకిస్తాన్ నాలుగు రాష్ట్రాలలో రెండు రాష్ట్రాలు అవామీ లీగ్‌ని కావడం--ఆయన సహించలేక పోయారు. ఇరాక్ నుంచి బలూచీ తిరుగుబాటు దార్లకు ఆయుధాలు అందుతున్నవనే నెపంపై బలూచిస్తాన్ వాయువ్య సరిహద్దు రాష్ట్రాల గవర్నర్లను (అవామీలీగ్ వారు) బర్తరఫ్‌చేసి, చివరకు ఆ రెండు రాష్ట్రాల ప్రభుత్వాధికారాన్ని తన అనుయాయుల హస్తగతం చేశారు. అసలే స్వేచ్ఛాపిపాసువులైన వారవడంచేత భుట్టో నిరంకుశ ప్రవర్తన దమననీతి అక్కడి ప్రజలలో అశాంతికి దోహదం చేసింది.

ఇప్పుడు షెర్పావో హత్య సందర్భంగా భుట్టో ప్రభుత్వం జాతీయ అవామీలీగ్‌ను పూర్తిగా నిషేధించి వలీఖాన్ సహా పలువురు పార్టీ నాయకులనుమూకుమ్మడిగా అరెస్ట్ చేసింది. ఈ నిషేధానికి కారణం "పాకిస్తాన్ సార్వభౌమత్వానికి ప్రాదేశిక సుస్థిరతకు భంగకరంగా" అవామీలీగ్ వ్యవహరిస్తున్నదని పాక్ ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, షెర్పావో హత్య జరిగిన వెంటనే ఈ నిషేధం విధించబడుతోంది గనుక, ఆ హత్యతో, అవామిలీగ్‌కు సంబంధం పెట్టే ప్రయత్నమే ఇది అని వేరే చెప్పనక్కర లేదు. కొందరు అతివాదుల చర్యను మొత్తం పార్టీకి అంటగట్టి అప్రతిష్టపాలు చేయాలని లేదా ఈ నెపంతో బలీయ ప్రతిపక్షమైన అవామీలీగ్‌ను తుదముట్టించి ఏకపక్ష నియంతృత్వాన్ని నెలకొల్పాలని చూస్తున్నారేమో తెలియదు. భుట్టో ఏమి సాధించాలనుకుంటున్నారో ఏమోగాని ఈ చర్యవల్ల సరిహద్దు రాష్ట్రంలో జనం మరింత రెచ్చిపోయిఅవామీలీగ్‌పట్ల ఆదరణ పెరగడం మాత్రం తథ్యం. లోగడ జనరల్ యాహ్యాఖాన్ ఇదే పొరపాటుచేసి అవామీలీగ్ రెండు రాష్ట్రాలలో బహుమెజారిటీ సంపాదించుకో గలిగేందుకు తోడ్పడ్డారు. ఇప్పుడు కూడా జరగబోయేది అదే.

సుందర నగరంగా బందరు అభివృద్ధికి కృషి

చరిత్ర ప్రసిద్ధి గాంచిన మచిలీపట్నం కృష్ణాజిల్లాకు ప్రధాన కేంద్రమైనా ఇంతవరకు పట్టణాభివృద్ధికొరకు ఎవరూ పనిచేసిన ప్రత్యేక శ్రద్ధాసక్తులు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ చూపటమేగాక,తానేస్వయంగా వెళ్లి ఎక్కడ ఏ మార్పులు చేయాలోచేది పరిశీలించి సాంకేతిక అధికారులతో వెంటనే చర్చించటం సాగుతున్నది.

ఇటీవలనే ఏర్పడిన పట్టణాభివృద్ధి సంఘం ప్రథమ సమావేశం కలెక్టరు శ్రీ వేణుగోపాల్ అధ్యక్షతను పురపాలక సంఘ కార్యాలయంలో 7 పతేదీ జరిగింది.

ఈ సమావేశంలో అనేక సాంకేతిక విషయాలపై కలెక్టరు నిర్దుష్టమైన వివరాలు ఇవ్వటం నిలేకర్లతోపాటు సాంకేతిక అధికారులకు కూడా ఆశ్చర్యం కల్గించింది.

పట్టణములోని ప్రధాన కేంద్రం రాబర్టు సన్ పేటలోని కోనేరులోని స్తంభంపై పెద్ద గడియారం ఏర్పాటుకు, కోనేరు సెంటరు నుండి బస్సుస్టాండు రోడ్‌కు, ఈ రోడ్‌లోని మురుగుకాల్వలకు ప్రత్యేకప్రాధాన్యతయిస్తూ, మిగిలిన రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం మరమ్మతులకు వర్కు నక్రమంలో పనులు ఆమలు జరపాలని, కలెక్టరు అధికారులను కోరారు. "నిధులు సమకూర్చుకునే మార్గాలు గురించి యోచించి చెప్పగలనని, జిల్లా కేంద్రమైన బందరు పట్టణాభివృద్ధి శీఘ్రగతిని జరగాలని, అభివృద్ధి కార్యక్రమంలో అధికారులు ఇతర పట్టణాలతోపోటీ పడినట్లుగా భావించి పట్టణం సుందరనగరంగా రూపొందించాలని కూడా కలెక్టరు గట్టిగా చెప్పారు.

లారీస్టాండును పట్టణ మధ్యలోగాక పెడన రోడ్డులో ఏర్పాటుకు అధికారులను చూడాల్సిందిగా కలెక్టరు ఆదేశించారు. ఈ పని డి. ఎస్. పి. ఆర్. డి. ఓ. లకు అప్పగించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రాకుండా చూడాలని ఆశాఖ అధికారులకు కలెక్టరు చెప్పారు. పట్టణంలో 3395 వీధి దీపాలున్నాయి. వీటిలో 958 బల్బులమీద దోములులేక తొడగబడినాయని డివిజనల్ ఇంజనీరు వివరించారు (అనేక వీధుల్లో వీధిదీపాలు ఇంకా వెలగటంలేదు)

పేనివికాలం అంతా పౌరులకు మంచినీటి సరఫరా నిమిత్తం మేనెలమొదటివారంవరకు మంచినీరు మంచి కాల్వలద్వారా విడుదల అప్పసరాన్ని మునిసిపల్ ఇంజనీరు వివరించారు. తానీ విషయం చూడగలమని కలెక్టరు అన్నారు.

పట్టణంలో మంచినీటి సరఫరా పథకానికి ఇప్పటివరకు 9.48 లక్షల రూపాయలు ఖర్చు కాబడినదని మారుమూల ప్రాంతాల ప్రజలందరికి మంచినీటి సరఫరా సమృద్ధిగా జరగాలంటే 4 రిజర్వాయర్లు (ప్రస్తుతము ఒకటేవున్నది) అవుసరమని, ప్రస్తుతం సరఫరా లోప్రెషర్‌లో జరుగుతున్నదని, ఇది హైప్రెషర్‌లో జరగాలని, ఇప్పుడున్న వోవరు హెడ్ గాంకు సరిపోదని, మరో 3 కాల్వాలు పుంటుందని, ఇందుకొరకు మొదటి దశ పనికి రు. 21.45 లక్షల పథకం రూపొందించబడినదని, రు. 14.30 లక్షలు జీవితబీమా నుండి లోనుగాను, మునిసిపాలిటీ భరించేది రు. 7.15 లక్షలని, మునిసిపాలిటీ మార్చి నెలాఖరుకు తనవంతులో 5 లక్షలు చెల్లిస్తున్నదని, లోగడ జీవిత బీమా సంస్థనుండి అప్పులుపొందిన మునిసిపాలిటీలవారు ఆబాకీలు చెల్లించకపోవటంవల్ల ఈ సంస్థలోన్లు ఇవ్వటానికి వెనుకాడుతున్నదని, ఈ అప్పుకు ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వవలసివుందని మొత్తం పని విలువలో 3వ వంతు పురపాలక సంఘాలు చూపటం అవుసరమని, ప్రభుత్వం కూడా కొంత మొత్తం అందచేస్తే నిధులు సమకూర్చుకుని పని ప్రారంభించవచ్చే ఏడాదిలోగా దాదాపు పూర్తిగా పనులు పూర్తిచేయవచ్చని, ప్రస్తుతం వున్న నెపోలియన్‌తోనే కొత్తగా నిర్మించిన జీవిత భీమా సంస్థ భవనాలున్న ప్రాంతానికి నీటి సరఫరా చేయటం జరిగినట్లు, అన్నిటికన్నా బందరులో భూమి ఇసుక ప్రాంతం కావటంలో ఒక పెద్ద సమస్యగా వుంటని, పక్కా మురుగుకాలువల నిర్మాణం జరిగితే రోడ్లు బాగుంటాయని వర్షాకాలంలో వచ్చే బెదలు మురుగు కాలువల నిర్మాణంతో తీరిపోతాయని, లేనిచో రోడ్లు దెబ్బతింటాయని ప్రజారోగ్య ఎక్సిక్యూటివ్ ఇంజనీర్లు (విజయవాడ) కలెక్టరుకు వివరించారు.

అతి ప్రాచీనమైన పురమందిరంగా పిలువబడే విక్టోరియా మెమోరియల్ టవున్ హాలును ఎలా అభివృద్ధి చేయాలనే విషయం తాను పరిశీలించి చెప్తానని కలెక్టరుచెప్పారు. (అనంతరం స్వయంగా వెళ్లిచూచారు.)

మున్సిపల్‌కమీషనర్ అండ్ స్పెషలాఫీసరు శ్రీ ఎం. గోవిందరాజు (కన్వీనరు) అనేక విషయాలు పట్టణాభివృద్ధికి చెందినవి వివరించారు.

ప్రత్యేకాంధ్ర ఆందోళన కాలంలో రు. 14 లక్షల పన్నులు వసూళ్ళు కాక నిలిచిపోయాయని, అవి ఆ తరువాత సంవత్సరాలలో వసూళ్లు చేస్తున్నట్లు మునిసిపాలిటీ ఆదాయ, వ్యయాలపై కలెక్టరు అడిగిన ప్రశ్నకు మునిసిపల్ అధికారి యిచ్చిన వివరణలో చెప్పబడింది.

ఆర్. డి. ఓ. శ్రీ ఆర్. చక్రధరరావు అసిస్టెంట్ కలెక్టరు (శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి డి. ఎస్. పి. మీర్జా బషీర్‌బేగ్, ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి, పబ్లిక్ వర్క్సు డ్రైనేజి ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా ఆరోగ్య, వైద్య శాఖల అధికారులు సమావేశానికి హాజరై చర్చల్లో పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక విలేఖరి

సిర్‌సిల్క్ ఫ్యాక్టరీ వ్యవహారం: శాసనసభలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11: ఆదిలాబాద్ జిల్లా సిరిపూర్‌లోని సిర్‌సిల్క్ ఫ్యాక్టరీని ప్రభుత్వం చేపట్టేభావంతో, ఈ సందర్భంలో ప్రభుత్వంచే నియమింపబడిన ప్రత్యేక సంఘం సమర్పించిన నివేదిక పరిశీలింపబడుతోందని పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నిన్న ఉదయం శాసనసభలో ప్రకటించారు.

ఆ నివేదిక పరిశీలించిన వెంటనే సర్వ నైకోనాగలమని శ్రీ ఎ. శ్రీరాములు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ మంత్రి తెలియజేశారు.

అంతకు ముందు శ్రీ శ్రీరాములు అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రి శ్రీ బసిరెడ్డి సమాధానమిస్తూ, సర్‌సిల్క్ ఫ్యాక్టరీలో ప్రభుత్వం సుమారు రు 80 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. అంతేకాక రు — 2,08,57,142 ఋణం ఇచ్చినదన్నారు. ఆ సంస్థ నుంచి 1—4—74 నాటికి ప్రభుత్వానికి రు 75,75,904 మేరకు వడ్డీరావలసి వున్నదని మంత్రి వివరించారు.

ఆ సంస్థ వార్షిక వాయిదాలు రు 30 లక్షల వంతున 1966 డిసెంబరు నుండి 68 డిసెంబరు వరకు గల బకాయిలు చెల్లించిందని అన్నారు. అయితే 69 డిసెంబరు వరకు బకాయి వుందని, అయితే తిరిగి 1973 డిసెంబరు నుంచి 1975 జనవరి వరకు రు 90 లక్షలు చెల్లించారని పరిశ్రమలమంత్రి తెలిపారు.

ప్రభుత్వం సామ్యవాదాన్ని ప్రబోధిస్తూ, గుత్త పెట్టుబడిదారులకు మూడు కోట్ల రూపాయిలు మేరకు నిధులు ఇచ్చి ఎలాప్రోత్సహిస్తోందని ప్రశ్నించారు.

త్రయిపాక్షిక ఒప్పందాన్ని నిర్వచించడంలో పనివాలయం, కొన్ని శాఖల ఉద్యోగులు కుమ్మక్కు అయినట్లు ఆయన ఆరోపించారు. త్రయిపాక్షిక ఒప్పందం ప్రభుత్వం నుండి రు 107 లక్షలు దోచుకున్న బిర్లాల సోదరులకు తోడ్పడేదిగా వుందని శ్రీ శ్రీరాములు విమర్శించారు.

ఆ సంస్థ ముందు వడ్డీ చెల్లించి, తరువాత అసలు ఫాయిదాలతో జమలు చేయవలసి వుండగా, తద్విరుద్ధంగా జరుగుతోందని శ్రీ శ్రీరాములు అన్నారు.

మంత్రి సమాధానమిస్తూ, త్రయిపాక్షిక ఒప్పందంలో ఒక క్లాజు తిరిగి చెల్లింపులు గురించి, ఒక క్లాజు లేక పోవడంవల్ల, ఋణదాతలకు అవకాశం కలిగిందని చెప్పారు.

ఎక్సపుంటెంట్ జనరల్ కూడా ముందు వడ్డీ చెల్లించి తరవాత అసలు పాయిదాలపై వాయిదాలు చెల్లించాలని అభిప్రాయం వచ్చిందని మంత్రి తెలిపారు. ఈ విషయం ఇప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఎన్. డి. ఎస్) ఇదంతా పెద్ద కుంభకోణమని అభివర్ణించారు. బిర్లాల యాజమాన్యానారు ఆల్కహాల్ బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకొని, అది ప్రభుత్వానికి లెక్కల్లో చూపడం లేదని ఆయన విమర్శించారు.

ఈ విషయం విచారణ చేయడానికి సభా సంఘాన్ని నియమించాలని ఆయన కోరారు.

బిర్లాలు అంటే ప్రభుత్వం భయపడి, వారిని అల్లుళ్లనను చూస్తున్నట్లు చూస్తున్నారని శ్రీ వంకా సత్యనారాయణ (కమ్యూ) ఆరోపించారు.

బిర్లాలకు ప్రభుత్వం భయపడటంలేదని సమకూర్చుకుని పని ప్రారంభించవచ్చే ఏడాదిలోగా దాదాపు పూర్తిగా పనులు పూర్తిచేయవచ్చని, ప్రస్తుతం వున్న నెపోలియన్‌తోనే కొత్తగా నిర్మించిన జీవిత భీమా సంస్థ భవనాలున్న ప్రాంతానికి నీటి సరఫరా చేయటం జరిగినట్లు, అన్నిటికన్నా బందరులో భూమి ఇసుక ప్రాంతం కావటంలో ఒక పెద్ద సమస్యగా వుందని, పక్కా మురుగుకాలువల నిర్మాణం జరిగితే రోడ్లు బాగుంటాయని వర్షాకాలంలో వచ్చే బెదలు మురుగు కాలువల నిర్మాణంతో తీరిపోతాయని, లేనిచో రోడ్లు దెబ్బతింటాయని ప్రజారోగ్య ఎక్సిక్యూటివ్ ఇంజనీర్లు (విజయవాడ) కలెక్టరుకు వివరించారు.

అతి ప్రాచీనమైన పురమందిరంగా పిలువబడే విక్టోరియా మెమోరియల్ టవున్ హాలును ఎలా అభివృద్ధి చేయాలనే విషయం తాను పరిశీలించి చెప్తానని కలెక్టరుచెప్పారు. (అనంతరం స్వయంగా వెళ్లిచూచారు.)

మున్సిపల్‌కమీషనర్ అండ్ స్పెషలాఫీసరు శ్రీ ఎం. గోవిందరాజు (కన్వీనరు) అనేక విషయాలు పట్టణాభివృద్ధికి చెందినవి వివరించారు.

ప్రత్యేకాంధ్ర ఆందోళన కాలంలో రు. 14 లక్షల పన్నులు వసూళ్ళు కాక నిలిచిపోయాయని, అవి ఆ తరువాత సంవత్సరాలలో వసూళ్లు చేస్తున్నట్లు మునిసిపాలిటీ ఆదాయ, వ్యయాలపై కలెక్టరు అడిగిన ప్రశ్నకు మునిసిపల్ అధికారి యిచ్చిన వివరణలో చెప్పబడింది.

ఆర్. డి. ఓ. శ్రీ ఆర్. చక్రధరరావు అసిస్టెంట్ కలెక్టరు (శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి డి. ఎస్. పి. మీర్జా బషీర్‌బేగ్, ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి, పబ్లిక్ వర్క్సు డ్రైనేజి ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా ఆరోగ్య, వైద్య శాఖల అధికారులు సమావేశానికి హాజరై చర్చల్లో పాల్గొన్నారు.

భారత్‌కు రష్యా నుంచి 267 వేల టన్నుల ఎరువులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: భారతదేశం ఈ ఏడాది సోవియట్ యూనియన్ నుంచి 2,67,000 టన్నుల ఎరువులు దిగుమతి చేసుకుంటుంది. ఇందుకు సంబంధించి భారత్ ఫనిజాలు లోహాలు వాణిజ్య సంస్థ, సోవియట్ సంస్థ మధ్య ఒప్పందంపై నిన్న ఇక్కడ సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందం ప్రకారం రెండు లక్షల టన్నుల యూరియాను, 67 వేల టన్నుల అమ్మోనియం సల్ఫేట్‌ను సోవియట్ యూనియన్ సరఫరా చేస్తుంది.

విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో సహకారం

విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో యిరోధిక సహకారానికి సంబంధించిన ఒప్పందంపై కూడా నిన్న సంతకాలు జరిగాయి. పరిశ్రమలు, పారసరఫరాల శాఖ మంత్రి శ్రీ టి. ఎ. పయి సోవియట్ విద్యుచ్ఛక్తి, రవాణా పరిశ్రమశాఖల మంత్రి శ్రీ జిగాలిన్ మధ్య చర్చలు ముగింపులో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

సోవియట్ యూనియన్ రానున్న కొద్ది మాసాలో హిందూస్థాన్ మెషిన్‌టూల్స్ సంస్థ యాంత్రిక పనిముట్ల నిమిత్తం చెప్పుకోదగ్గ మేరకు ఆర్డర్లు యివ్వగలదని భావించబడుతున్నది.

భారత్ నుంచి మూడవ దేశానికి పరికరాలు సరఫరా చేయడానికి చెప్పుకోదగ్గ అవకాశం కలదని ఉభయదేశాలు అంగీకరించాయి. యాంత్రిక పనిముట్లు సరఫరా గురించి చర్చలు జరిపి వివరాలు ఇరుపక్షాలు చెయ్యడానికి సుంకోక సోవియట్ బృందం భారత్ సందర్శించ వచ్చునని భావించబడుతున్నది.

పొగాకు పరిశ్రమ వ్యవహారాలపై దర్యాప్తు సంఘం: మంత్రి అంజయ్య ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11: పన్నులు వస్తున్నాయని పొగాకు వ్యాపారులు, అలాలు వస్తున్నాయని పనివారలు పరస్పర విరుద్ధ వాదాలు చేస్తున్నందున ఈ వ్యవహారమంతా సాకల్యంగా విచారించడానికి కోర్టులఆదేశంప్రకారం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించినదని ఇప్పుడు అడ్జుడికేషన్ నడుస్తోందని కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య నిన్న శాసన సభలో చెప్పారు.

అవసరమైతే ఈ పరిశ్రమకు రక్షణ నిబంధనలుకూడా పర్తింప జేయగలమని మంత్రి హామీ యిచ్చారు.

ప్రశ్నోత్తరాల అనంతరం శ్రీ జి. వి. అంజనేయశర్మ దాదాపు పదినేల మంది దాకా పొగాకు పనివారికి వ్యతిరేకంగా యజమానులు నిరుద్యోగం కల్పించే స్థితికి వచ్చారని, ఈ పరిశ్రమను అత్యవసర పరిశ్రమగా ప్రకటించి రక్షణ నిబంధనలు అమలు చేసి పనివారికి రక్షణ, న్యాయము కలిగించాలని కోరారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు కృష్ణాజిల్లాలో యజమానులు కలెక్టరు పిలిచినారని స్థితికి వచ్చారంటే పనివారికి ఏర్పడిన ముప్పును గమనించాలన్నారు.

కార్మిక మంత్రి శ్రీ అంజయ్య క్రిందటి నెల 22న యజమానుల, కార్మికుల ప్రతినిధులతో మాట్లాడామని, పరస్పర సంప్రదింపులకు సిద్ధ పడ్డారని చెప్పారు. అవన్నీ విఫలమైతే, కార్యక్రమం కూడా ప్రభుత్వం ఆలోచించే పున్నదనీ అన్నారు.

శ్రీ గిరికి 'భారతరత్న' ప్రదానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: మాజీ రాష్ట్రపతి శ్రీ వరాహగిరి వెంకటగిరికి నిన్న మధ్యాహ్నం ఇక్కడ రాష్ట్రపతిభవన్‌లో జరిగిన ఒక ఉత్సవంలో "భారత రత్న" బిరుదు ప్రదానం చేయడం జరిగింది.

ఇంతవరకు అత్యున్నతమైన సేవల నిర్వహించిన రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, పండితులు, శాస్త్రజ్ఞులు, రాజకీయవేత్తలు 16 మందికి "భారతరత్న" బిరుదు ఇవ్వడం జరిగింది.

ముఖ్యమంత్రికి శ్రీ సిద్ధారెడ్డి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 11: పేరుభొట్ల పాలెం సిట్టి త్రవ్వకాన్ని గూర్చి శాసన సభ ఫిబ్రవరి 13న చర్చించే ముందు ఆనాటి ప్రభుత్వ అభిప్రాయాలు, అప్పటి పరిస్థితులు తాము వివరించడానికి వీలుగా ఈలోపలే శాసనసభా కాంగ్రెసు పక్ష సమావేశం ఏర్పాటుచేయాలని మాజీ మంత్రి శ్రీ తీరం సిద్ధారెడ్డి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు ఒక జాబు వ్రాశారు.

(2 వ కాలం తగువాయి)

తీర్మానం చేయాలి.

ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో వెంటనే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే రాష్ట్రంలో మళ్ళీ ఆందోళన రాగలదని హెచ్చరించారు.

ఈ ప్రతినిధివర్గంలో వి. రామారావు, డి. సూర్యప్రకాశరెడ్డి, పి. వి. చంద్రమౌళి, కె. సి. రంగారెడ్డి, ఎల్. ఎస్. రాజు (నీరంతా ఎస్. ఎల్. సి.లు), బంగారులక్ష్మణ్ (రాష్ట్ర జనసంఘం కార్యదర్శి), టి. రామాచార్యులు (సంయుక్త కార్యదర్శి), కొమరగిరి కృష్ణమోహనరావు (కృష్ణా జిల్లా జనసంఘం అధ్యక్షుడు), ఎ. లక్ష్మీనారాయణ, సి. జంగారెడ్డి, సి. శ్రీరాములు, ఎ. సాంబశివరావు ప్రభృతులు వున్నారు.

ఎన్.జి.ఓ.ల పిల్లలకు రాయితీలు పెంచే విషయం పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11: ఎన్. జి. ఓ.ల పిల్లలకు విద్యాసంబంధమయిన రాయితీలు— 35 రూపాయల నుంచి 105రూపాయలకు— పెంచే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నిన్న ఉదయం శాసన సభలో తెలియచేశారు.

శ్రీ జి. కృష్ణారెడ్డి (కాం.) అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిస్తూ, 1959—60 నుంచి ఎన్. జి. ఓ. ల పిల్లలకు ఈ రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు.

శ్రీ ఎ. శ్రీరాములు (పి. డి.) అడిగిన ఉపప్రశ్నకు మంత్రి జవాబిస్తూ 1973 ఆగస్టులో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఎన్. జి. ఓ. ల పిల్లలకు విద్యాసంబంధమయిన రాయితీలు— 35 నుండి 105రూపాయలకు—పెంచవలసిందిగా సిఫార్సు చేసిందని, ఆ విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు.

ప్రభుత్వ నౌకర్ల తరగతి ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక సదుపాయాలు కలిగించాలని శ్రీ ఎం. సోంకార్ (మార్క్సిస్ట్)సూచించారు.

శ్రీ సి. వి.కె. రావు (ఇండి.) ఉపప్రశ్నకు సమాధానమిస్తూ ఇంటర్మీడియెట్ వరకు ఉచిత విద్య సౌకర్యాలు కలుగజేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని మంత్రి వివరించారు. రాయితీలు పెంచే విషయం ఇప్పుడు ఆర్థికశాఖ పరిశీలనలో ఉన్నట్లు శ్రీ శ్రీరాములు ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు.

చిత్రపటం

12 2-1975 బుధవారం
శక. సం. 1896 మాఘమాసం 23

★ మేషం: వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది.

★ వృషభం: ప్రయోజనంగల సంభాషణలు జరుపగలరు. దైవకార్యాలు నెరవేరతాయి.

★ మిథునం: అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ కర్కాటకం: మీ కార్యక్రమాల్లో శ్రమ కలుగు తుంది. చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును.

★ సింహం: రావలసినడబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

కన్య: అనవసరమైన సందేహాలు కలుగుతాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

★ తుల: వ్యాపారంలో అదాయం పెరుగుతుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు అభిస్తాయి.

★ వృశ్చికం: మీ మంచితనమే మీకు లాభంగా కలిగించగలదు. బంధు మిత్రులను కలుసుకొంటారు.

★ ధనుస్సు: వ్యాపారంలో పాటివారి పోటీ తగ్గుతుంది. అనుకూలమైన సమాచారం అందుతుంది.

★ మకరం: కుటుంబ సంతోషం అభిస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

కుంభం: మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు.

• మీనం: వృత్తి వ్యాపారాల్లో వ్యతిరేకత యేర్పడగలదు. అధికవ్యయం జరుగుతుంది.

మహేష్

"దొరబాబు" శతదినోత్సవ విశేషాలు!

ఫిబ్రవరి 9, సాయంత్రం ఆరు గంటలకు విజయోత్సవోద్యానం కేరింతలతో మారుమోగుతూ ఆనందమయమైంది. తోటంతా దక్షిణభారత చిత్ర ప్రముఖులు చిరుదీపాల బల్బులతో వెలిసిల్లింది.

ఫణి మజాకీ కంపెనీ వారి ఎన్నెన్నో "దొరబాబు" బాబుగారు రెండ్రోజులు ఎంతో లోలులు ప్రదర్శింపబడింది శతదినోత్సవ సభకు "జడిగర్ లింగం" వారిగారు అధ్యక్షత వహించారు.

తనకు, నాగేశ్వరరావుగారి సాన్నిహిత్యాన్ని స్నేహాన్ని వివరించి, లక్ష్మీకాంతం అయిదారోగ్యాలు ప్రసాదించి, ఎది కాలంపాటు ఎరిగ్రమంతో పరిపాటుగా చేసి వున్న పరిమాత్ముడు యివ్వాలని ప్రార్థించారు ఆయన వేరొక సభలో పాల్గొనవలసి వుందని చెప్పి అధ్యక్షస్థానాన్ని "నటరత్న"కు అప్పగించారు

ఒకే సభలో నలుగురు ఎమ్మెల్యేలు ఆసీనులయిన దృశ్యం మదుర ఎమోతిని రగిలించింది

"నటరత్న" అధ్యక్షత వహించి, శతదినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

బహుమతి ప్రదాతయగు ఎమ్మెల్యే ప్రజాశాంతి భానుమతి అక్కడనే ఎటువంటి ప్రాభవాన్ని ప్రకటించి, దొరబాబు తన అభిరుచికి భిన్నంగా వున్నా, లండంలో కూడా నాగేశ్వరరావు సమర్థంగా నటించారని పేర్కొన్నారు. ఈ ఏడు పరిశ్రమకు రెండు రథచక్రాల్లాంటి అక్కినేని— సందమూరి చిత్రాల శతదినోత్సవ సభలలో పాల్గొన్నందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు నాగేశ్వరరావుగారిని కలిసి చాలా రోజులైంది అమెరికానుంచి వచ్చినప్పుడు కలిసే అవకాశం లేకపోయింది. ఆయనరోమే ఎమ్మెమతి ప్రదానం చెయ్యడానికి అంగీకరించాను అని ఆమె అప్పుడు ప్రేక్షకులు కరతాళధ్వనులు చేశారు.

శతదినోత్సవ సభలో గొల్లపూడి దాశరథి గుమ్మడి, సత్యనారాయణ, రాజబాబు ప్రసంగించారు. సత్యనారాయణ స్పీచ్ అందరినీ ఆకర్షించింది. చిత్రం డెబ్బతిన్నప్పుడు ఎందుకు అలా అయిందో కలిసి చర్చించడం మంచిది అన్నారాయన

"నటసార్వభౌమ" మాట్లాడుతూ "దొరబాబు చిత్రం సంబరులో విడుదల కావడం తనకు యిష్టం లేదని, జనవరికి అయితే మరింత లాభాన్ని ఆర్జించి పెట్టి యుండేదని చెప్పారు



చిత్రం పూర్తి గాకుండా విడుదలైంది. మరోరెండుసీన్లు తీయాల్సివుంది సంబరులో బబబంతంగా విడుదల చెయ్యాలుడింది అయినా, వందరోజులు ప్రదర్శించడంలోనే అంతకంటే ఆనందం ఏమింటుంది అన్నారు

రిటైర్‌మెంట్ విషయంలో ఎప్పటికప్పుడు తను ఏడో పొయ్యన్నట్లు చెప్పుకొంటూ, యిక్కయూ రథం ఆగదు అన్నప్పుడు సభ జయజయధ్వనులతో మిన్ను ముట్టింది

పరిశ్రమకు ముసలం ఎట్టింది 1976 లోగా పెద్ద నష్టం రావడం తథ్యం ఎవరికి నష్టం వస్తుందో, ఎవరు దెబ్బతింటారో వేచి చూడాల్సిందే. కొత్త రక్తాన్ని సంతరించుకుని, వచ్చిన తను కొత్త తాలిక వర్తించే మనిషి అన్నారాయన.

"దొరబాబు" తన ఆఖరి చిత్రమయుంటే బతుకు ఏమై యుండేది అని ఆయన ప్రశ్నించారు. భానుమతిగారు, రామకృష్ణగారు తనకు మాణిక్యంలాంటి పాత్రలనిచ్చి ప్రోత్సహించినందుకు సహముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

నిర్మాతలు మా వాచులారిటీకి డబ్బ



భూసంస్కరణల చట్టంపై రిట్ దరఖాస్తులు: విచారణ మార్చి 3వ తేదీకి వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (భూకమతాల గరిష్ట పరిమితి విధింపు) చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలు చేయబడిన రిట్ దరఖాస్తుల విచారణను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫుల్‌బెంచి వారు మార్చి 3వ తేదీకి వాయిదా వేశారు.

రిట్ దరఖాస్తుల విచారణ న్యాయమూర్తులు సర్వశ్రీ కోకా రామచంద్రరావు, కె. ఎ. సుబ్బార్, పి. శివశంకర్‌లతో కూడిన సంపూర్ణ ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది.

తమ తరఫు న్యాయవాది శ్రీ పుష్కరాలా రాక అలస్యమయినందున విచారణ వాయిదా వేయాలని అర్జీదారులు కోరగా, ఫుల్‌బెంచి వారు మార్చి 3వ తేదీకి వాయిదా వేశారు.

మంగళూరు, ఫిబ్రవరి 11 : మంగళూరులో అక్రమంగా చేయబడిన 61 మందినీ వెంటనే తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోబడగలరని దక్షిణ రైల్వేజనరల్ మేనేజర్ శ్రీ సత్యనారాయణ రైల్వే కార్మికుల ప్రతినిధులకు మేము హామీ ఇచ్చారు.

జాతీయ అవామీ శాసన సభ్యులకు రక్షణలు రద్దు

— పాక్ పార్లమెంటు చట్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: నిషేధింపబడిన జాతీయ అవామీ పార్టీకి చెందినకేంద్ర రాష్ట్ర శాసన సభల సభ్యులను అరెస్టుచేసి, నిర్బంధంలో ఉంచేందుకు పాకిస్తాన్ పార్లమెంటు చట్టరీత్యా తగు ఆదేశాలిచ్చింది.

జాతీయ, రాష్ట్ర శాసనసభల సభ్యులకు అరెస్టు నుంచి రక్షణ లేకుండా చేస్తూ అధికార పక్షం నిన్న రాత్రి హడావిడిగా పార్లమెంటు చేత ఒక శాసనం ఆమోదింపజేసింది.

ఏ శాసన సభ్యుణ్ణి అయినా సరే జాతీయ శాసనసభ లేదా రాష్ట్రశాసనసభ సమావేశానికి 14 రోజుల ముందుగా గాని, తరువాత గాని ఏ నేరనిరోధక చట్టం క్రిందనైనా అరెస్టు చేసేందుకు మూతన శాసనం ప్రభుత్వానికి అధికారం ఇస్తోంది.

జాతీయ అవామీ పార్టీ సభ్యులపై ప్రభుత్వం అతి త్వరితంగా తీసుకున్న చర్యల మూలంగా ప్రతిపక్ష సభ్యుల సంఖ్య తగ్గిపోయింది. మిగిలిన ప్రతిపక్ష సభ్యులు, జాతీయ శాసనసభ సెనేట్ ఈ సందర్భంలో ఆమోదించిన రెండు బిల్లులను వ్యతిరేకించారు.

ఈ శాసనాలు తీసుకు రావడం "ప్రజాస్వామ్యాన్ని త్రోసిపుచ్చడమే" నని వారు అన్నట్లు బి. బి. సి. తెల్పింది. వివారణ జరిపించకుండా జనాన్ని నిర్బంధంలో ఉంచుతున్నందుకు కూడా వారు ప్రభుత్వాన్ని విమర్శించారని బి. బి. సి. విలేకరి ఇస్లామాబాద్ నుంచి తెల్పాడు.

గతకొన్ని మాసాలుగా దేశంలో చాలా రాజకీయ హత్యలు జరిగాయని, నేరస్థులను ఇంతవరకు పట్టుకోనలేదని, వాయువ్య సరిహద్దు రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి, జమయిత్—ఉల్—ఉలేమా— ఎ—ఇస్లాం నాయకుడు అయిన మవులానా ముఫ్తీమహమ్మద్ పేర్కొన్నారు. వలిఖాన్ నాయకత్వంలోని జాతీయ అవామీ పార్టీతో కలసి జమయిత్—ఉల్—ఉలేమా—ఎ— ఇస్లాం 18 మాసాల పాటు వాయువ్య సరిహద్దు రాష్ట్రాన్ని, బలూచిస్తాన్‌ను పరిపాలించిన దరిమిలా అవి బర్తరఫ్ అయ్యాయి.

పాకిస్తాన్ కేంద్ర మంత్రి శ్రీ అబ్దుల్ హఫీజ్ పీర్జాదా జాతీయ శాసనసభలో ఈ అత్యవసర శాసనాలను సమర్థిస్తూ 'పాకిస్తాన్‌కు ముప్పు కలిగిస్తున్న అసాధారణ పరిస్థితి గూర్చి మాట్లాడారు.

దేశ సమగ్రతను, ప్రజల సంక్షేమభాగ్యాన్ని సౌభాగ్యాన్ని పటిష్టం చేయడమే ఈశాసనం లక్ష్యమని శ్రీ పీర్జాదా అన్నట్లు పాకిస్తాన్ రేడియో తెల్పింది.

విదేశాల పట్ల భక్తి ప్రపత్తులు లేనివారు దీనిని చూచి భయపడవలసిన పని లేదని కూడా శ్రీ పీర్జాదా అన్నారు.

ఒక్క రాష్ట్రంలో 48 బాంబు ప్రయోగాలు జరిగి, అమాయకులు మరణించారని, ఈ పరిస్థితులలో ప్రభుత్వం చూస్తూ కూర్చోజేదని ఆయన అన్నారు.

వాయువ్య సరిహద్దు రాష్ట్రం, బలూచిస్తాన్‌లలోని జాతీయ అవామీ పార్టీ కార్యాలయాలన్నిటికి నిన్న సీళ్లు వేయబడినట్లు పాకిస్తాన్ రేడియో ఈ ఉదయం తెల్పింది.

పార్టీ రికార్డులన్నిటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని కూడా అది వివరించింది.

—:o:—

వాణిజ్య పంటలపై ప్రత్యేక పన్ను : శాసన సభలో విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 11: నిన్న వాణిజ్య పంటలపై ప్రత్యేక పన్నుకు సంబంధించిన శాసనసభలో జరిగిన చర్చలో శ్రీ బస్వు, బిల్లును బలపరుస్తూ, వర్షాధారపు భూములను, కరువుకాటకి ప్రాంతాలను పన్ను నుంచి మినహాయించాలని కోరారు.

శ్రీ రజబలీ, రైతులపై అధిక భారం పడరాదన్నారు. శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి బిల్లును బలపర్చారు. శ్రీ వీకటి పరశురామానాయుడు రైతులు అధిక పన్నులు చెల్లించే స్థితిలో లేరన్నారు. శ్రీ మద్దికాయల ఓంకార్ రైతులను క్రుంగదీసే ఈ పన్నును తీసివేయాలన్నారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి, చెరుపులను, ప్రాజెక్టులను ఒకటిగా చూపి గుర్రాన్ని, గాడిదను ఒకటి చేశారని అన్నారు. ఒక వంక మిర్చి పంటలను ప్రోత్సహిస్తూ ఒకే చోట రెండు పంటలు వేస్తే లక్షన విస్తీర్ణంలో గల భూమిలోని పంటకు కూడా నీళ్ళు ఇస్తూ ఉన్న పంట పద్ధతిని లెక్కలు కట్టడం సమంజసమా అని ప్రశ్నించారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు, వత్తి, పొగాకు పండించే రైతులకు దెబ్బతిన్నందున వారికి మినహాయింపు ఇవ్వాలని కోరారు. శ్రీ వెంకట రత్నంనాయుడు చెరకు, అరటి పండించే రైతులపై వాణిజ్య పంటల పన్నులు పడే ప్రమాదం గురించి హెచ్చరించారు. ఏడేళ్లు అయితేగాని కాపు రాని నిమ్మతోటలు కూడా వాణిజ్య పంటల్లో చేర్చడం అన్యాయమని అన్నారు.

శ్రీ కాసాని నారాయణ, వర్షపాతం సరిగా లేని, వెనుకబడిన ప్రాంతాలుగా ప్రకటించబడిన 76 తాలూకాలను ఈ పన్ను నుండి మినహాయించాలని కోరారు.

శ్రీ జోగినపల్లి దామోదరరావు, రైతులకు భారంగా ఉండకుండా ఉండేవిధంగా పన్ను ఉండాలన్నారు.

శ్రీమతి తత్వరీబాయి రైతులకు ఈ బిల్లు బాగా యిబ్బంది కలిగిస్తుందని విమర్శించారు. శ్రీ జి. వెంకటేశం బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. శ్రీ ఎస్. వెంకట రత్నం ప్రతిదాంట్లో న్యాయస్థానాల ప్రమేయం లేకుండా ప్రభుత్వం చెయ్యడాన్ని గర్హించారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు, కొబ్బరితోటల రైతులు యిబ్బందులు గమనించాలని కోరారు.

ఈ బిల్లు పరిశీలనను నిన్న పూర్తి చేద్దామని సభాపతి శ్రీ రేబాల దశరథరామిరెడ్డి చేసిన సూచనను శ్రీ సి. వి. కె. రావు, శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ నాగిరెడ్డి ప్రభృతులు వ్యతిరేకించారు. అయితే నిన్న చర్చను ముగించబెడ్దామని సభాపతి అన్నారు.

శ్రీ మందపాటి నాగిరెడ్డి, నాగార్జునసాగర్ క్రింద వత్తి, పొగాకు రైతులకు ఎకరానికి రు. 134, రు. 99 ఇస్తు పడుతుందని గమనించాలని, కొన్ని సర్దుబాట్లు చెయ్యక తప్పదని అన్నారు.

అంతటిలో సభ నేటి ఉదయం ఎనిమిదిన్నర గంటలకు వాయిదా పడింది.

రాష్ట్రపతి ప్రసంగం : కేంద్ర మంత్రివర్గం ఖరారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : ఫిబ్రవరి 17న ప్రారంభమవుతున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో రాష్ట్రపతి చేసే ప్రసంగంలో పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల రవాణా పునరుద్ధరణ పట్ల భారత్ ఆందోళన వ్యక్తం కాగలదని భావించబడుతున్నది.

రాష్ట్రపతి ప్రసంగాన్ని కేంద్రమంత్రి వర్గం నిన్న ఖరారు చేసింది. పాకిస్తాన్‌తో సంబంధాలను మామూలు దశకు తీసుకు రావడానికి భారత్ ఒక క్రమం ప్రకారం సాగించిన కృషికి ఈ కొత్త పరిణామం ఏ విధంగా అవరోధం కాగలదో ఆ ప్రసంగంలో పేర్కొనబడుతుందట్లు తెలుస్తున్నది.

పంటలకు సంబంధించి తాజా పరిస్థితి, పారిశ్రామిక ఉత్పత్తి ధోరణులు, ధరలలో కొంత సుస్థిరత్వం ప్రాప్తించడానికి జాగ్రత్తతో కూడిన ఆశావాదం ఆర్థిక పరిస్థితి సమీక్షలో వ్యక్తమవుతుంది.

ద్రవ్యోల్బణం నిరోధానికి 1974 లో ప్రభుత్వం తీసుకున్న చర్యల ప్రభావం, ప్రభుత్వరంగం కృషికి సంబంధించిన సమీక్ష, 1975—76 లో ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులు కూడా రాష్ట్రపతి ప్రకటనలో వుంటాయి.

తన పొరుగు దేశాలతో ముఖ్యంగా సింధు శాఖ ప్రాంతం దేశాలతో భారత్‌కు గల సన్నిహిత స్నేహపూర్వక సంబంధాలను గురించి రాష్ట్రపతి ప్రసంగంలో నొక్కి చెప్పడం జరుగుతుందని భావించబడుతున్నది.

సమస్తిపూర్ సంఘటన దర్యాప్తు సంఘం నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : సమస్తిపూర్ కార ప్రకటన తెలుపుతున్నది.

బాంబు పేలుడు కేసు దర్యాప్తునకు మాత్యూ సంఘం నియామకానికి సంబంధించి ప్రభుత్వం నిబ్బ తాంచనపూర్వకంగా ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ ఏక సభ్య సంఘం మూడు నెలల్లో తన దర్యాప్తును పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించగలదని అసాధారణ గెజిట్‌లో ప్రచురించబడిన లేఖ

పేలుడు పూర్వాపరాలు, వాస్తవాల గురించి భద్రత, వైద్య సంబంధమైన ఏర్పాట్లు తాలినంతగా జరిగినవా లేదా అనే అంశాన్ని గురించి ఈ సంఘం విచారణ జరుపుతుంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి చర్యలు సూచించమనందిగా సంఘాన్ని కోరడంజరిగింది

కోడర్మా, ఫిబ్రవరి 11: ఒక ప్రయివేట్ బస్సు కోడర్మా అడవులలోని కర్లాటి నదిలో బోల్తా కొట్టడం తో కనీసం 8 మంది మరణించారు 60 మందికి పైగా గాయపడ్డారు నదికి ఎన్న కొయ్య వంతెన మీదుగా బస్సు పోతున్నప్పుడు ఆ వంతెన కూలిపోవడం తెలుస్తున్నది రాత్రి సినిమా, పర్యటన అంతర్వాల వెడుతున్న ఈ బస్సులో పాచ్చు మంది ప్రయాణికులు పున్నట్లు చెప్పబడుతున్నది

క్రొత్త సంవత్సరపు ఘంటానాదము

హర్యానా స్టేట్ లాటరీస్ యిస్తోంది రు. 10 లక్షలు

12,500 బహుమతులలో 63వ బంపర్ డ్రా

10-3-1975



ALSO MINI DRAWS ON JANUARY 21 FEB. 5 & 20, 1975

1st Prize (1) Rs 15,000 in Cash Or one House under E.W.S. Scheme of Haryana Housing Board at Ambala, Yamunanagar, Karnal, Panipat, Sonepat, Faridabad (Common to all Series)

2nd Prize (5) Rs 1,000 each
3rd Prize (5) Rs 500 each
(One Prize from each Series)

4th Prize (50) Rs 100 each (Ten numbers to be drawn applicable to all the series)

5th Prize (100) Rs 50 each (Twenty numbers to be drawn applicable to all the series)

మీ అదృష్టానికి సంకేతాలు పలుకుతోంది

మొదటి బహుమతి (1) రు. 2,50,000
రొఖము లేదా రు. 200000 రొఖము పరియు హర్యానా హౌసింగ్ బోర్డు ఎం. ఐ. బి. స్కీము క్రింద అంబాలా/యమునానగర్/కర్నాల్/పానిపట్/సోనేపట్/ఫరీదాబాద్‌లో ఒక గృహము (అన్ని సీరీస్‌లకు కలిపి.)

కన్సోలేషన్ బహుమతులు(4) రు. 1000 వంతున (4 యితర సీరీస్‌లలో 1వ బహుమతి పొందిన నెంబరు గల టిక్కెట్లకు)

రెండవ బహుమతి (1) రు. 33,000
రొఖము లేదా ఒక అంబాసిడర్‌కారు లేక హర్యానా హౌసింగ్ బోర్డు ఎల్. ఇ. జి. స్కీము క్రింద అంబాలా/యమునానగర్/కర్నాల్/పానిపట్/సోనేపట్/ఫరీదాబాద్‌లలో ఒక గృహము (అన్ని సీరీస్‌లకు కలిపి.)

కన్సోలేషన్ బహుమతులు (4) రు.500 వంతున. (4) యితర సీరీస్‌లలో 2వ బహుమతి పొందిన నెంబరు గల టిక్కెట్లకు)

మూడవ బహుమతి (2) రు. 5000
రొఖము లేదా రాజదూత్ మోటార్ సైకిల్ (అన్ని సీరీస్‌లకు కలిపి)

నాలుగవ బహుమతి (5) రు. 1000
ఒక్కొక్కటి (ఒక్కొక్క సీరీస్‌లో 1బహుమతి వంతున)

అయిదవ బహుమతి (12000) రు.50 వంతున ప్రతిసీరీస్‌లోనూ మొదటి 1000 టిక్కెట్లుగల బ్లాకు నుంచి 3 నంబరులగల 4 నెంబర్లు డ్రా తీయబడును. తర్వాతి బ్లాకులకు ప్రతిసీరీస్‌లోనూ యివే నెంబర్లు బహుమతి పొందగలవు.

ఇప్పటివరకు వంపిణీ అయిన బహుమతుల మొత్తం రు. 3 కోట్లు. మొత్తం బహుమతులు అందుకున్న వ్యక్తులు సంఖ్య: 110382

జి. కె. జైన్, ఐ.ఏ.ఎస్., డైరెక్టర్

తిరుపతిలోగల

తిరుమల-తిరుపతి

దేవస్థానములకు ఇచ్చే కానుకలు

ఇండియా అంతట వున్న మా బ్రాంచీలు అంగీకరించబడును.

ఈ కానుకలు దిగువ చిరునామా వున్న మా తిరుపతి బ్రాంచి మూలకంగా దేవస్థానము ఖాతాకు అదే రేటున పంపబడును.



విజయ బ్యాంక్ లిమిటెడ్
308 గాంధీ రోడ్, తిరుపతి — 517501
(ఆంధ్రప్రదేశ్)

హెచ్చరిక నోటీసు



సెం. ఎం. వై. ఎస్. 1867.

మా క్లయింట్లు— ది గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీ, గవర్నమెంట్ ఆఫ్ మైసూర్, సోప్పు బాక్సు నెం. 5531, బెంగుళూరు — 560055 వారినబ్బుల విషయంలో ఎం వై ఎస్. 1867 నెంబరు క్రింద రిజిస్టర్డ్ చెయ్యబడి, క్లాసు 3లో చేర్చబడి, మైసూరాండల్ "మైసూర్‌శాండల్ సోప్" అను మాటలు కల ట్రేడ్ మార్కును రిజిస్టర్డ్ ప్రొప్రయిటర్లని యిందుమూలంగా ప్రజలకు, వ్యాపారస్తులకు తెలియ జేయబడుతున్నది.

నీతినియమాత్మేదికొందరువ్యక్తులు/సంస్థలు"శాండల్ సబ్బుల"పదజేనకనిపించేవిధంగామోసంగా మాక్లయింట్లు హక్కులకు భిన్నంగా అటువంటి ట్రేడ్‌మార్కునే పోలివున్న సబ్బులు తయారుచేసి మాక్లయింట్ల నాణ్యతైనసబ్బులుగానే తమసరుకును చెలామణి చేస్తున్నారని మాక్లయింట్లకు యిటీవల తెలియవచ్చింది. సబ్బులుండే అట్ట పెట్టె పీది డిజైను, రంగుల పద్ధతిపైన, యాజమాన్యం పైన పేర్కొనబడిన మా క్లయింట్లదే అయివున్నందున ఎవరైనా వ్యక్తులు లేదా పరలు సదరు రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కును రంగుల విధానాన్ని అక్షరాల పొందికను, జనరల్ గెటప్‌ను సబ్బుల విషయంలో ఉల్లంఘించినా, మా సరుకుగానే చెలామణి చేసినా ఇచ్చు టెట్ చేసినా సివిల్ క్రిమినల్ చర్యలు రెండూ వైకొనబడగలవు కనక ఆటువంటి చట్టవిరుద్ధమైన ఇమిటేషనులను ఉపయోగించవలదని యిందుమూలంగా మరోసారి హెచ్చరించబడుతున్నారు.

(సం) ఎం. ఆర్. లక్ష్మీనారాయణరావు,
రిజిష్టర్డు ట్రేడ్‌మార్క్స్ ఏజంటు,
ది ఆల్ ఇండియా ట్రేడ్‌మార్క్స్ ఏజన్సీ,
విశ్వేశ్వరపురం, బెంగుళూరు—4.

MCA/MSIL-WN

20వ రైల్వేబడ్జెట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 :

కొత్త రైల్వేమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ ఫిబ్రవరి 20 న పార్లమెంటుకు 1975—76 సంవత్సరానికి రైల్వే బడ్జెటును సమర్పిస్తారు.

సాధారణ బడ్జెటు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఫిబ్రవరి 28వ సమర్పిస్తారు.

బడ్జెటుకు కొద్ది రోజులు ముందుగా ఉభయ సభలలోను బడ్జెట్‌కు ముందు జరిపే ఆర్థిక సర్వే ప్రతిని ప్రవేశ పెడతారు.

రాజ్యసభలో ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు లోక్‌సభలో ఫిబ్రవరి 20 నుంచి 26 వరకు రాష్ట్రపతి ప్రసంగం పై చర్చ జరుగు తుంది.

కాకినాడలో లెవీ చెల్లించని ఇద్దరికి జైలుశిక్ష

కాకినాడ, ఫిబ్రవరి 11 : లెవీ ధాన్యం చెల్లించనందుకు ఇద్దరు రైతులకు కాకినాడ రెండవ అదనపు ఫస్టుక్లాస్ మేజస్ట్రేట్ శ్రీ డి. వి. రమణ మూర్తి జైలు శిక్షలు విధిస్తూ తీర్పు చెప్పారు.

శిక్షలు పడినవారు రాపంసెట్టి నాగభూషణం (చంద్రంపాలెం)' చాళ్లగళ్ల సత్యనారాయణ (అమ్మతపురం)లు. వీరికి రెండుమాసాల కఠిన కారాగార శిక్షలు విధించబడినవి.

నాగభూషణం 22 క్వింటాళ్లు, సత్యనారాయణ 33 క్వింటాళ్లు లెవీ చెల్లించవలసి వున్నది. వీరిపై కాకినాడ తహసీల్దార్ శ్రీ పి. ఎ. శర్మ కేసులు దాఖలు చేశారు.(స్వ.వి.)

నాయకత్వం మార్పు; లేదా అసెంబ్లీసమావేశంవాయిదా

—గవూర్ వ్యతిరేకవర్గం పట్టు

పాట్నా, ఫిబ్రవరి 11 : రాష్ట్ర శాసన సభ కాంగ్రెస్ పార్టీ నాయకత్వ సమస్యను ఈ నెల 12వ తేదీలోగా ఇరారు పరిష్కారం చేయడమైనా, లేక శాసన సభ బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేయించడమో జరగాలని, పట్టుపట్టాలని నాయకత్వంలో మార్పుకోరే వర్గం నిన్నరాత్రి నిర్ణయించడంలో బీహార్ శాసన సభా కాంగ్రెస్‌పార్టీలో సంక్షోభం తీవ్రమైంది.

మాజీమంత్రి శ్రీ జైనారాయణ్‌మహతాగ్రహం లోమదో మాజీమంత్రి సర్వశ్రీ శత్రుఘ్నసింగ్ అధ్యక్షతను జరిగిన సమావేశంలోపై నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం నాయకత్వం మార్పు కోరే వర్గం ప్రతినిధి ఒకరు పత్రికలవారితో మాట్లాడుతూ పరిస్థితి తీవ్రంగా ఉన్నదనీ, పార్టీ, నాయకుని భవితవ్యంపై కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బారువా ఒక నిర్ణయాన్ని తీసుకోవడం తప్పదనీ అన్నారు.

శ్రీ బారువా నేడు ఢిల్లీనుంచి ఢిల్లీ బయలుదేరేలోగా ఒక నిర్ణయం తీసుకోగలరనే తాము ఆశిస్తున్నామన్నారు. ఈ వర్గం మరల నేడు సమావేశమై, ఇరారు వ్యాఖ్యాన్ని రూపొందిస్తుంది.

కార్మిక శాఖ వికేంద్రీకరణ: శ్రీ అంజయ్య ప్రకటన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : రాష్ట్రాన్ని ఆరు మండలాలుగా విభజించడం ద్వారా కార్మిక శాఖను వికేంద్రీకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నిన్న ఉదయం శాసన సభలో చెప్పారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (కమ్యూ) అడిగిన ప్రశ్నకు మంత్రి బదులుచెబుతూ ఈ నిర్ణయం 1—11—74 నుండి అమలులోకి వచ్చిందని అన్నారు. ప్రతి జిల్లాలోను లేబరు కోర్టు ఏర్పాటుచేసే విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో వున్నదని మంత్రి ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పారిశ్రామిక చట్టం, కార్మిక శాసనాలు కట్టుదిట్టంగా అమలుజరిగేట్లు చర్యలు తీసుకుంటామని శ్రీ అంజయ్య హామీ యిచ్చారు.

ఆదా చేసుకోండి

ప్రతిసారీ రు. 2 కి పైగా...!

టాటాస్ తేజ్ తో

ఏ ఇతర అధిక ధర కల్గిన డిటర్జెంట్ పౌడర్ వలె చక్కగా ఉతుకోండి.

మొదట, మీరు పెట్టే ఖర్చు చాలా తక్కువ (ప్రతి 1000 గ్రా. మీద రు. 2/— కి పైగా ఆదా చేస్తారు). ఎందు చేతనంటే టాటాస్ తేజ్ ఇమిడికైనది. ఆరదుతో అనవసరమైన నింపటానికి వాడిన పదార్థాలు ఏమీ లేవు; మళ్ళీ పెట్టే, ఖరీదైన ప్యాకేజింగ్ కూడా లేదు.

తరువాత, కొద్దిగా వాడితే చాలు, ఎందుచేతనంటే టాటాస్ తేజ్ ఇమిడికైనది మరియు బరువైనది. ఒక అర బకెట్ నీళ్ళలో—కేవలం ఒక్క టేబుల్ స్పూన్ తేజ్ వేస్తే చాలు. ఎన్నో బట్టలు తెల్లగా, కాంతివంతంగా ఉతుకోవచ్చును. ఇప్పుడే టాటాస్ తేజ్ వాడటం ప్రారంభించండి. ప్రతిసారీ రబ్బు ఆదా చేసుకోండి.

పరిగి ఉపయోగించుకోవటానికి వీలైన జార్డతో కూడాలభిస్తోంది.

టాటాస్ తేజ్
అత్యంత-విలువైన ఇమిడికైన వాషింగ్ పౌడర్

A TATA DEAL

CMTT-3-203 Tel

కాంగ్రెసుతో సి. పి. ఐ. పొత్తు: శ్రీ సుందరయ్య విమర్శ

వరంగల్లు, ఫిబ్రవరి 11: మార్క్స్, లెనిన్ మహాశయులు ప్రబోధించిన ఆశయాల ప్రాతిపదికగా ఉండే సామ్యవాదానికి కట్టుబడి వున్న పార్టీ తమది ఒక్కటేనని, ప్రజల సమస్యల పరిష్కారానికి, నిజమైన ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరచగల పార్టీ కూడా తమ పార్టీ ఒక్కటేనని, కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్ట్) ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య ఇక్కడ ఒక పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

బహిరంగ సభని, పార్టీ యొక్క వరంగల్లు విభాగంవారు ఏర్పాటు చేశారు. 27 ఏళ్ల పరిపాలన అనంతరం కూడా కాంగ్రెసు ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించలేకపోయింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం క్రింద అప్పగించబడిన అధికారాన్ని దుర్వినియోగం చేయటంతో ఏ సమస్యలూ కాంగ్రెసు పరిష్కరించలేకపోయింది.

అధికారంలోని కాంగ్రెసును అభ్యుదయకరమైన పార్టీఅని, ప్రగతిశీలకమనీ అనటం ఆత్మవంచన. పెట్టుబడిదారీ భూస్వామ్య వ్యవస్థం బలపర్చటమే కాంగ్రెసు చేస్తూవచ్చిన పని. సామ్యనిస్థితి అధ్యాప్తంగానే ఉన్నది అని ఆయన పేర్కొన్నారు.

కాబట్టి యిట్టి కాంగ్రెసుతో సి. పి. ఐ. చేతులు కలపటం కేవలం అవకాశవాదం. కాంగ్రెసు ఇచ్చే దయాధర్మ భిక్షంగా, అధికారంలో కొంతవాటా పంచుకోటానికిగాను అవకాశవాదిగా ఈ సి. పి. ఐ. వ్యవహరిస్తున్నది. నిజంగా, కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత ధ్యేయం అయితే, మార్క్సిస్టు పార్టీతో సి. పి. ఐ. కలిసి, సోషలిస్టు ప్రభుత్వ స్థాపనకు నడుం కట్టాలి అని శ్రీ సుందరయ్య అన్నారు.

నక్సలైట్లమనీ, అతివాదులమనీ చెప్పుకొంటూ, గిరిజన ప్రాంతాల్లో హత్యలు సాగించే విప్లవవాది కమ్యూనిస్టుల కార్యకలాపాలను ఆయన పెడదారికి మళ్లించబడిన దుస్సాహసం అని అభివర్ణించారు.

జయప్రకాష్ ఉద్యమానికి మద్దతు

బీహారులో కాంగ్రెసుకు వ్యతిరేకంగా సాగే ప్రజా ఉద్యమాన్ని ఆయన సమర్థించారు. అది ప్రజాస్వామికమైన ఉద్యమం అనీ న్యాయమైనదీ అన్నారు.

ముందు చేపట్టవలసిన సాంఘిక ఆర్థిక కార్యక్రమాలను స్పష్టీకరించటం శ్రీ జయప్రకాశ్‌నారాయన్ విద్యుక్తధర్మం అని ఆయన అన్నారు.



ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మే నెల 5 వ తేదీన రెట్టి రాగిగనుల పరిశ్రమను జాతికి అంకితం చేసినప్పటి చిత్రం. ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్‌ను కూడా చిత్రంలో చూడవచ్చు.

బీహారు పద్ధతిలో దేశవ్యాప్త ఉద్యమం: శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

(స్వకీయ నిలేఖిని)

కాకినాడ, ఫిబ్రవరి 11: బీహారు పద్ధతి ఉద్యమం దేశంలో అంతటా వ్యాపించేయటమే, దేశం ఎదుర్కొనే ఆర్థిక సమస్యలకూ, అశాంతికీ విరుగుడు కాగలదని, అట్టి ఉద్యమమే దేశ సమస్యలకు నివారణోపాయమనీ, మొన్న సాయంత్రం ఇనపటి టవున్ హాల్లో బహిరంగ సభలో మాట్లాడుతూ, భారతీయలోక్‌దల్ ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షులు శ్రీ గౌతులచ్చన్న ఉద్ఘాటించారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే గాని, ఉక్కు కర్మాగారం, ఎరువుల కర్మాగారం యీ ప్రాంతాల్లో ఏర్పడజాలవని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పట్టి నిష్ప్రయోజనమైన వాగ్దానాలు మాత్రమే చేస్తున్నదనీ, త్వరలో రు. 500 కోట్ల మేరకు పన్నులు, కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా కార్యక్రమానికిగాను విధించటం తథ్యమనీ శ్రీ లచ్చన్న అన్నారు.

శ్రీ జయప్రకాష్‌నారాయణ్ ఉద్యమానికి ప్రజలు గట్టి మద్దతునివ్వాలన్నారు. శ్రీ ఎం. వి. శాస్త్రి అధ్యక్షత వహించారు. బి. ఎస్. డి. రాష్ట్ర విభాగం కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి కూడా మాట్లాడారు.

పి. టి. ఐ. యీ క్రింది వార్త తెలుపుతున్నది.

బియ్యం కిలో రు. 1-25 పైసలకు విక్రయించాలి

పేద వర్గం ప్రజలకు చౌక దుకాణాల ద్వారా బియ్యం కిలో 1 కి రు. 1.25 పైసలకే విక్రయించాలని, గట్టిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ భారతీయ లోక్‌దల్ కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదించింది.

కార్యవర్గం శనివారంనాడు సమావేశమైంది. ధాన్యం లెవీని, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో నిర్బంధపెట్టటం తథ్యమని కూడా కార్యవర్గం కోరింది.

తిరుపతిలో గొట్టపు బావుల త్రవ్వకం: మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11: తిరుపతిలో గొట్టపు బావుల త్రవ్వకం నిలుపుదల చేయవలసిందిగా తాను ఉత్తర్వులుగాని, ఆదేశాలుగాని జారీ చేయలేదని పురపాలక శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నిన్న ఉదయం శాసనసభలో స్పష్టం చేశారు.

విశాఖపట్నంలో ఉక్కుకర్మాగారాన్ని కాకినాడలో ఎరువుల కర్మాగారాన్ని ఇంకా స్థెర్లు ట్యూబ్ కర్మాగారాన్ని, ధర్మల్ కేంద్రాన్ని సత్వరం నిర్మించాలని మరొక తీర్మానంలో కోరారు.

శాసనసభలలో సభాధ్యక్షుల పాత్ర: ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 11: పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణలో శాసనసభల అధ్యక్షస్థానంలో వుండేవారు సాగించవలసిన పాత్ర చాలా కీలకము, ప్రాముఖ్యము అయినదని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ టి. వెంగళరావుమొన్న శాసనసభ స్పీకర్ (సభాపతి) శ్రీఆర్. దశరథరామిరెడ్డి గౌరవార్థం జరిగిన సత్కార సభలో మాట్లాడుతూ ఉటంకించారు.

శాసనసభలో ప్రశాంతత, హుందాతనం కాపాడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాలవారు శ్రీ దశరథరామిరెడ్డి ఎంపిక గురించి హర్షం ప్రకటించటంవలన ఆయనను ఎంపిక చేయటం ఎంత సమంజసమో బుజువు అయిందని అన్నారు.

అన్ని వర్గాలవారూ, ముఖ్యంగా ప్రతిపక్షాలవారు తమకు సభాపతి విధుల నిర్వహణలో సహకారాన్ని అంద జేయాలని శ్రీ దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

జంటనగరాల విద్యుత్ వాడకందార్ల సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 11: జంటనగరాల విద్యుత్ వాడకం దార్ల సంఘం ఒకటి శ్రీ ఎం. ఎం. హసీం (ఎం. పి.) అధ్యక్షులుగా, హాజీ— మంత్రి శ్రీ ఎం. ఆర్. శ్యామారావు ఉపాధ్యక్షులుగాను మరి అయిదుగురు సభ్యులుగాను ఏర్పడింది. విద్యుత్ వాడకం దార్ల కష్ట నష్టాలను విద్యుత్ బోర్డుకు వివరించడం ఈ సంస్థ లక్ష్యంగా వుంది.

తగ్గింపు! తగ్గింపు! తగ్గింపు!
10 పైసల నుండి 25 పైసల వరకు
మొట్టమొదటిసారిగా విజయవాడలో ప్రఖ్యాతిగాంచిన ప్రిన్స్ షోరూంవారి
గౌస్వర్గంపుధరలతో అమ్మడం ప్రారంభం!! జిన్సాక్ జాకెట్, కేటడ్ ఫ్యాషన్, ఎంబ్రాయిడరీ, కూబాయుత్ బాయిల్స్, ఆఫ్ వాయిల్స్, గార్డన్, ప్రింట్స్, అద్దంజా, కంబికాటన్, మణిపూర్, టెర్రికాట్ ప్రింటెడ్, చీరలు, మానవరంజక చీరలు, పాప్లిన్ ప్రింట్, రూబాయికే ఓమ్నాబిగాలు, దుస్తుల్లు, మరియు, బుర్కాలు, కౌన్పరములు విక్రయింపబడుచున్నవి!
త్వరపడండి!
ప్రిన్స్ షోరూం 77801
బస్సెంటర్ రోడ్. విజయవాడ.2.

సెక్సుబాంబ్ బిందు మైమరపించే స్టెంగారెలు చూడండి!
ఈ నెల 14 చోరీ చోరీ విడుదల! ఉపయుక్తంతో
సంగీతం శంకర్ జైకిషన్ శ్రీతిరుమల ఎంటర్‌ప్రైజెస్ రిలీజ్

పెరుగున ఉన్నంతవరకే నీ నీడ తోడుగా వుంటుంది
చీకటిలో నువ్వు సాగితే అది నీకు దూరమౌతుంది..
ఈ పరమార్థం తెలిసినవాడే బ్రతుకును సార్థకమౌతుంది
ఫిబ్రవరి 14 విడుదల!

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
చదువు-సంస్కారం
నిర్మాత కె. రాఘవ
రాజశ్రీ
TARAKARAMA

హైదరాబాద్ నోబుల్ లో..
42 వ వారం
తప్పక చూడండి!

కృష్ణ సమర్పణ విజయా వారి చిత్రం
అల్లూరి సీతారామరాజు
TARAKARAMA

అక్కినేని నాగేశ్వరరావు నటించిన
మంచి పెంపుదలలతో ఫిబ్రవరి 15 విడుదల!

రమేంద్ర ఆర్ట్ పిక్చర్స్
భక్త పోతన
శ్రీనారదా ఫిల్మ్స్

విధి విలాసం! ఆనాడు కైకమ్మ ఆ వరములే అడగకుంటే ఇంత రామాయణం జరిగి వుండేదికాదు! అసూయాపరులు అనే నింద ఆమె భరించింది! అసురసంహారమహత్కీర్తి నొందకుండింది!

తప్పక చూడండి!
శ్రీ లక్ష్మీనారాయణ ఫిల్మ్స్
శ్రీ రామాంజనేయ యుద్ధం



కల్లోలానికి గురియైన జమ్మూకాశ్మీరు ప్రాంతంలో క్రితం శుక్రవారంనాడు కర్ఫ్యూ సడలించగా ప్రార్థనలకు హాజరైన ముస్లిం జనసమూహం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై శ్రీ కామరాజ్ నిశిత విమర్శ

సేలం, ఫిబ్రవరి 11: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల శ్రేయస్సు అక్కరలేదనీ, ఎన్నికలకు తగిన సమయాన్ని కనుగొనడం పట్ల మాత్రమే వారు శ్రద్ధచూపుతున్నారనీ, అందువల్ల లిరిగి వారు అధికారంలోనికి రావచ్చునని సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజు అన్నారు.

ఇక్కడికి సమీపంలోని తిరువెంగోడులో గాంధీ ఆశ్రమం స్వర్ణోత్సవ సభలో శ్రీ కామరాజు మాట్లాడుతూ, డి. ఎం. కె. తో గాని, ఎ. డి. ఎం. కె. తో గాని, ఆ పార్టీలతో పొత్తులు గల మరే పార్టీతో గాని తమ పార్టీ ఎన్నికలపొత్తు కుదుర్చుకునే ప్రశ్నలేదని స్పష్టం చేశారు. కేంద్రంలో అవినీతి ప్రభుత్వాన్ని ఎ. డి. ఎం. కె. సమర్థిస్తూ, రాష్ట్రంలో అవినీతి డి. ఎం. కె. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నదని విమర్శించారు.

రాజకీయ రంగంలో నైతిక విలువలను నిలబెట్టేందుకు దేశ రాజకీయ రంగంలో శ్రద్ధ వహించవలసినదిగా మేధావులకు శ్రీ కామరాజు విజ్ఞప్తి చేశారు.

—o:o—

పాక్‌కు అమెరికా ఆయుధాలపై భయం లేదు: మీర్దా వివరణ

ఫజిల్కా, ఫిబ్రవరి 11: పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై నిషేధాన్ని తొలగించడానికి అమెరికా చేస్తున్న ఆలోచన గురించి మన దేశంలో అనవసరంగా ఆందోళన చెందవలసిన పని లేదని రక్షణ ఉత్పత్తి శాఖ సహాయమంత్రి శ్రీ రామ్‌నివాస్ మీర్దా చెప్పారు. ఇంతవరకు మనతో చేసినయుద్ధాలలో అమెరికా, చైనాల ఆయుధాలను పాకిస్తాన్ ప్రయోగించినప్పటికీ, ఆ దేశం ఓడిపోయిందన్నారు. మనం ఎంత ప్రయత్నిస్తున్నప్పటికీ, పాకిస్తాన్‌లో మన సంబంధాలు మనం ఆశించినంత మెరుగు కాలేదన్నారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada.
Phones: 75667 & 75226.

ఆశ్చర్యంలేదు అతడు ఇండూ రోల్ ఫిల్మ్ మరియు బ్రోమైడ్ పేపరు ఉపయోగిస్తాడు. మిట్టర్ బేడీ, ఆర్ కృష్ణన్ గూడా అంతే.

వీరంతా బాగా పేరు ప్రసిద్ధిపొందిన ఫొటోగ్రాఫరులు. వాస్తవానికివారు అంతర్జాతీయంగా పేరుబడిన బ్రాండు దేనినైనా వాడవచ్చు. అయినా వారు వాడేది ఇండూ —— ఎందుకంటే అది చాలా ఉత్తమమైనదని వారు గ్రహించారు.

మీ కెమేరా, లెన్స్, విధానము, ఏదైతేనేమి? ఇండూ రోల్ ఫిల్మ్ బ్రోమైడ్ పేపరు మీకు ఉండనే ఉంది.

ఎందుకంటే మంచి రోల్ ఫిల్మ్, బ్రోమైడ్ పేపరు ఇచ్చే ఫలితాలన్నీ ఇండూ ఇస్తుంది. స్వచ్ఛమైన వర్ణవైవిధ్యము, భావస్ఫుటత, అవిరళమైన విశిష్టత, కణికా సౌందర్యత, మొదలైన వాటిని కలిగిస్తుంది. అతి సులభంగా అభినుంది.

ఈ వృత్తిగలవారు ఇండూనే అభిలషిస్తారు అనేది మీకే తెలుస్తుంది.

ఇండూ శ్రేణి—భారత దేశపు స్వావలంబన ఉద్యమంలో ముఖ్యపాత్రను వహిస్తూంది.

ఇండూ రోల్ ఫిల్మ్, ఇండూ ఫొటోగ్రాఫిక్ పేపరు, ఇండూ సీసీ పోజిటివ్, ఇండూ సీసీ-సౌండ్ నెగిటివ్, ఇండూ X-రే ఫిల్మ్, ఇండూ మీడియం కాంట్రాస్ట్ గ్రాఫిక్ ఆర్ట్స్ ఫిల్మ్, ఇండూ డయా పోజిటివ్ ఇండూ డాక్యుమెంట్ కాపీయింగ్ పేపరు.

హిందుస్తాన్ ఫొటో ఫిల్మ్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్
(భారతీయ ప్రభుత్వము తోడ్పడిన ఉద్యమము)
ఇండూనగర్
ఉదకమండ్ 643 005

ఇండూ విశిష్టతకు ప్రామాణ్యతనిస్తుంది. నలుపు మరియు తెలుపులో.

INDU®



ధిరాజ్ చౌడ పేరు మీరు వినే ఉంటారు
అతడు ప్రతీది ఉత్తమమైనదిగా ఉండాలనే ఆశిస్తాడు
SAA/HPF/1378 TEL